## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO: APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి: 3 | సంచిక: 31 | మంగళవారం, ఆగస్టు 27, 2024 | ఎడిటర్: పి .వేణుగోపాల్ రెడ్డి | పేజీలు: 08 | వెల: రూ.2/-





## బదిలీల హైరానా

- కీలక శాఖల్లో మార్పులకు ప్రభుత్వ ఆదేశం
- ఎమ్మెల్యేల ఆశీస్సుల కోసం ఉద్యోగుల ఆరాటం
- కూటమి నేతల ద్వారా సిఫార్సు లేఖలకు ఒత్తిళ్లు
- కోరుకున్న స్థానాల కోసం కొందరు పైరవీలు
- వైసీపీతో అంటకాగిన వారిలో ఆందోళన
- నెలాఖరుకు ముగియనున్న ప్రక్రియ

ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో కీలక శాఖల్లో పనిచేస్తున్న వారు అనుకూలమైన స్థానాల కోసం వేట ప్రారంభించారు. పోస్టింగ్‌లలో అధికారపార్టీ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు ప్రాధాన్యం ఉండటంతో అత్యధిక శాతం మంది ఉద్యోగులు.. టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఇతర ముఖ్య నేతల ఆశీస్సుల కోసం ఆరాటపడుతున్నారు. కూటమి పార్టీలకు చెందిన ద్వితీయశ్రేణి నేతల ద్వారా వారిపై ఒత్తిళ్లు పెంచుతున్నారు. సిఫార్సు లేఖలు పొందేందుకు ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈక్రమంలో కొందరు ఉద్యోగులు గతంలో తమకు పరిచయం ఉన్న టీడీపీ నేతలు, పైస్థాయి అధికారుల ద్వారా ఒత్తిడి తెస్తున్నారు. మరికొందరు స్థానిక నాయకులను వివిధ రూపాలలో ఆకర్షించి పైరవీలు కూడా చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేసమయంలో ఐదేళ్లుగా వైసీపీ నేతలతో అంటకాగిన ఉద్యోగులు హైరానా పడుతున్నారు. ఎలాగోలా టీడీపీ ఎమ్మెల్యేలను కలిసేందుకు మార్గాలను వెతుక్కుంటున్నారు.

## మహారాష్ట్రలో కూలిన ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం



## కోటగల్లి ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో ఏసీబీ సోదాలు.. కారణమిదే!

నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు. పిల్లలకు అందుతున్నకాస్మొటిక్ చార్జెస్, పౌష్టికాహారం, ఆడిట్ వివరాలపై అధికారులు తనిఖీలు చేపట్టారు. ఏసీబీతో పాటు లీగల్ మెట్రాలజీ, శానిటేషన్, ఫుడ్ ఇన్స్పెక్టర్, పే అండ్ అకౌంట్స్ శాఖల అధికారులు సోదాలు నిర్వహించారు. హాస్టల్‌లో పిల్లలు పడుతున్న ఇబ్బందులు, వసతులపై అధికారులు ఆరా తీశారు. పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈరోజు (మంగళవారం) ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కు ముందే హాస్టల్‌లో సోదాలు చేపట్టారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఫుడ్‌కి సంబంధించిన కొన్ని పదార్థాలను సీజ్ చేసి ల్యాబ్ పంపనున్నారు.

## విత్తు కొట్టడమే లైంగిక నేరస్థులకు అసలైన శిక్ష అవుతుందా?




- ఇంకేమైనా మార్గాలు ఉన్నాయా?

అర్ధరాత్రి ఒంటరిగా మహిళ నడిచొచ్చినప్పుడే అసలైన స్వాతంత్ర్యమని మహాత్మా గాంధీ చెప్పాడు. సంపూర్ణ స్వేచ్ఛను మహిళలు పొందినప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమని రష్యా నిర్మాత లెనిన్ అన్నాడు. రోడ్లపైనే కాదు.. నలుగురూ ఉండే ప్రాంగణాల్లోనే మహిళలపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి.

# సాగు పాఠాలు నేర్చుకుంటూ..

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు
- పంటలపై రైతులకు సలహాలు, సూచనలు, అవగాహన

భువనగిరి రూరల్, ఆగస్టు 26: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ సమాచారాన్ని అందించడంలో బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్న తరుణంలో విద్యారంగంలో సాంకేతికతను ప్రవేశ పెట్టడం, విద్యార్థినులకు మేలు చేస్తోంది. వ్యవసాయ విద్యార్థులకు అవగాహన పెంచేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు దోహదం చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఏరువాక కేంద్రం జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్త కె. మమత పర్య వేక్షణలో భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి, వీరవెల్లి, అనాజీ పురం, బొల్లేపల్లి, గౌస్‌నగర్, తాజ్‌పూర్, కూనూరు, ముత్తిరెడ్డిగూడెం, మోటకొండూరు గ్రామాలను ఎంపిక చేసుకున్నారు. ఈ నెల ఆగస్టు 12నుంచి డిసెంబరు 12వ తేదీ వరకు మొత్తం నాలుగు నెలల పాటు గ్రామాల్లోనే పర్యటిస్తూ 46మంది విద్యార్థినులు నాగిరెడ్డిపల్లి గ్రామా నికి ఆరుగురు విద్యార్థులు, మిగితా గ్రామాలకు ఒక్కో గ్రామానికి ఐదుగురు చొప్పున గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల నుంచి వ్యవసాయ సమాచారాన్ని, సర్వేల రూపంలో సేకరిస్తున్నారు.



## త్వరలో మరో 35 వేల ఉద్యోగాల భర్తీ

- ప్రిలిమ్స్ ఉత్తీర్ణత సాదించిన 135 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున అందజేశారు.
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.
- సీఎం రేవంత్ రెడ్డి



## అన్న క్యాంటీన్లకు భారీ విరాళం

- సెల్‌కాన్ సీఎండీ భారీ విరాళం
- చంద్రబాబును కలిసి అందజేసిన గురుస్వామి నాయుడు



## కుదరని ఏకాభిప్రాయం



- నలుగురు జిల్లా అధికారుల పోస్టులపై తర్జనభర్జన
- అధికారపార్టీ నేతల తీరుపై ఆరా తీస్తున్న అధిష్ఠానం

ఒంగోలు: జిల్లాలో అధికారుల బదిలీల వ్యవహారంపై తెలుగు దేశం పార్టీ ప్రజాప్రతినిధులు ఏకాభిప్రాయానికి రాలేక పోయారు. ప్రధానంగా మూడు, నాలుగు శాఖల జిల్లా అధికారుల నియామకం విషయంలో ప్రతిష్టంభన నెలకొంది.

# టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల నూతన కమిటీ ఎన్నిక



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 మహబూబాబాద్ జిల్లా టౌన్ పరిధిలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్ ) పేరుతో కొత్త పెన్షన్ విధానాన్ని ఏప్రిల్ 2025 నుంచి అమలు చేస్తామని ప్రకటించిందని, ఇది పాత పెన్షన్ విధానానికి ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని అన్నారు. ఇలాంటి నూతన పెన్షన్ స్కీములతో ఉద్యోగులను మరోసారి వంచించకుండా పాత పెన్షన్ విధానాన్ని యధాతథంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు అనంతరం మహబూబాబాద్ మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి బలాస్టి రమేష్, ఎన్నికల పర్యవేక్షకులు వై సాయిబాబు ప్రకటించారు. మండల కమిటీ అధ్యక్షుడిగా గణపురం బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా సారెడ్డి రామలింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా బి ప్రకాష్, బి శంకర్, పి హరిణి, గునిగంటి శ్రీను, కార్యదర్శులుగా వివెండి రఫీక్, ఎం కవిత, జి సరిరాం, సోమ రవి, బి మంగీలాల్, జిల్లా కౌన్సిలర్స్ గా రాచకొండ ఉపేందర్, కే వసంత, కోడూరి శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, జి అనిత, ఎస్ సైదులు రెడ్డి, బి జబర్ లాల్, డి నరేష్ లను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్ సీనియర్ ఉపాధ్యాయులు బి రాజు, ఆర్ యాదగిరి, టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు

# చెరువుల పరిరక్షణకు హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత తప్పదు...

**- మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ...**



జనసముద్రం న్యూస్(ఆగస్టు 26) హుజురాబాద్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముందుగా రాజధాని నగరంలో,తరువాత అన్ని జిల్లాల్లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయో వాటిని చెరువులు పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం నుండి వాతావరణాన్ని పరిరక్షించుకోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి గతంలో ఉన్న చెరువులకు ప్రభుత్వ లెక్కలకు రికార్డులకు అనుగుణంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు,గతంలో ఇక్కడ చెరువు ఉండే అని తెలిసిన వారు స్థానికులు ఎవరైనా పోలీసు అధికారులు,రెవెన్యూ ఇలా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి.ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి చెరువుల పరిరక్షణ స్థానికులదే.ప్రభుత్వనికి ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపులు లేవు.ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది.ప్రభుత్వం చేస్తున్న పనిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్శిస్తున్నారు.ఎక్కడైనా అన్యాయం జరిగింది అంటే న్యాయ స్థానాలు ఉన్నాయి.చెరువులు ఆక్రమణల పై ప్రభుత్వం సీరియస్ గా ఉంది.హైదరాబాద్ ఒకప్పుడు లేక్ సిటీ గా ఉండేది.చెరువుల పరిరక్షకులు అందరూ ఎక్కడెక్కడ అక్రందనకు గురయ్యాయో వాటి ఆధారాలు ఆనవాళ్లు సంబంధిత అధికారులకు ఇవ్వాలి.33 జిల్లాల్లో ఎక్కడైనా గ్రామాలు, మండలాలు,పట్టణాలు , మున్సిపాలిటీ చెరువులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాల్లో మీకు ఉన్న అవగాహన,ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకురండి,ప్రజలంతా ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలన్నారు.

# గోడకూలి దుర్మరణం చెందిన చిన్నారి శ్రీకృతి కుటుంబాన్ని పరామర్శించిన గోపి రజక...

**- నడుము విరిగిన రేవతి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న...**



జనసముద్రం న్యూస్(ఆగస్టు 26) హుజురాబాద్ ప్రతినిధి.జోగులాంబ-గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రంలో కొత్తపేట కాలనీలో తడకల ఇంట్లో నివాసం ఉంటున్న చాకలి రేవతి నర్సింహులు దంపతులకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు నివాసం ఉంటున్నారు.మంగళవారం నాడు కురిసిన భారీ వర్షాలకు గోడ కూలి చిన్నారి శ్రీకృతి పై పడటంతో అక్కడికక్కడే మరణించిన వార్తా రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే,కొత్తపేట కాలనీకి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.తల్లి నడుముపై పడటంతో నడుము విరిగిన రేవతి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న గోపి రజక.అక్కడి ఎమ్మార్వోతో గోపి రజక ఫోన్ లో మాట్లాడి నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని కోరారు.ఎమ్మార్వో మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ కి పంచనామా చేసి పంపడం జరిగిందని త్వరలో ఆ కుటుంబానికి నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పరామర్శించిన వారిలో ఏబిడియంఎస్ ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య,జిల్లా ఉపాధ్యక్షులు,సి.నర్సిములు, జిల్లా నాయకులు పేపర్ నర్సిములు, నాగేష్ ,తిమ్మప్ప, బందన్న ,శివకుమార్, రవికుమార్, వెంకటరాముడు, రామకృష్ణ , బందన్న పచ్చర్ల, రంగస్వామి, వీరన్న,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలి

**- గ్రామపంచాయతీ భవనంలో ఎంపీడీవో కార్యాలయం నిర్వహణ**
**- ఫారెస్ట్ క్వార్టర్స్ లో ఎంఆర్ఓ కార్యాలయం నిర్వహణ**





మంచిర్యాల జిల్లాలో జైపూర్ మండలాన్ని 2016లో విభజించి నూతన భీమారం మండలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది భీమారం మండలంలో 11 గ్రామపంచాయతీలు ఉన్నాయి నూతన మండల ఏర్పాటుతో అధికారులు అప్పటికప్పుడు అందుబాటులో ఉన్న భవనాలలో కార్యాలయాలను తాత్కాలిక పద్ధతిన ఏర్పాటు చేశారు కానీ సుమారుగా భీమారం మండల ఏర్పాటు 8 సంవత్సరాలు కావస్తున్నది కానీ నేటి వరకు అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఇటు అధికారులు అటు ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు కాబట్టి

ఉన్నతాధికారులు వెంటనే స్పందించి భీమారం మండలంలో నూతన ప్రభుత్వ కార్యాలయం నిర్మించాలని భీమారం మండల ప్రజలు కోరుతున్నారు

# కాన్పుకు వచ్చిన మహిళ కడుపులో కణితి తొలగింపు



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం జిల్లా మెదక్ ఆగస్ట్ 26 కాన్పుకు వచ్చిన మహిళ కడుపులో కణితి తొలగింపు కాన్పుకు కోసం వచ్చిన మహిళ కడుపు లో ఉన్న కానీతిని మెదక్ వైద్యులు గుర్తించారు చిన్న శంకరంపేట్ మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన కర్రోళ్ల మహిపాల్ భార్య జ్యోతి కాన్పు కోసం మెదక్ మత శిశు ఆసుపత్రికి వచ్చింది సిజేరియాన్ చేయగా పెద్ద అండఆశయ కానీతిని ఆదివారం రాత్రి శస్త్రచికిత్స చేసి తొలగించినట్లు డా. శివ డయల్ తెలిపారు. ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కణాతి బయాప్సీ కి పంపినట్లు పేర్కొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన గూడూరు నారాయణరెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి సోమవారం రోజున యశోద హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి కనుక్కొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్య వంతునిగా తిరిగి ప్రజల మధ్యకు వచ్చి ప్రజాసేవ చేయాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని చెప్పారు.

# ఖాళీ సీట్ల భర్తీ కై స్పాట్ కౌన్సిలింగ్.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 26 ఆగస్టు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలో గల (టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్) తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు) లో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ కోర్సులలో ఖాళీలు ఉన్నాయని సదరు సామాజిక వర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలతో పాటుగా ఓసి కమ్యూనిటీ కి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్. కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.లచ్చయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తమ పదవ తరగతి సర్టిఫికెట్లతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో తేదీ:28-ఆగష్టు-2024 న స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని, ఆయా సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.




సీట్ల ఖాళీ వివరాలు

| | SC | SGC | ST | BC | minority | OC | |
|---|---|---|---|---|---|---|---|
| Mpc | 12 | 01 | 01 | 01 | 01 | 01 | =17 |
| Bipc | 22 | 01 | 03 | 01 | 01 | - | =28 |

Principal Tgswrs jammkunta

# జిట్టా బాలకృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:-హైదరాబాద్ పట్టణంలోని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గదారి కిషోర్ కుమార్,తదితరులు.అనంతరం ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అన్నారు.

# త్వరలోనే 35 వేల ఉద్యోగాల భర్తీ

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే రాష్ట్రంలో 35 వేల ఉద్యోగ ఖాళీలకు నోటిఫికేషన్లు విడుదల చేసి.. భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తేల్చి చెప్పారు. విద్యార్థులు, కంపెనీల మధ్య అంతరం ఏర్పడుతోందని సీఎం అన్నారు. ఇక తాము ఉద్యోగ నియామకాలు చేపడితే.. ప్రతిపక్షాలు పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారని.. తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 90 రోజుల్లోనే 30 వేల మందికి తమ ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందించిందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన.. మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. సరైన సమయంలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం తాము ఉద్యోగ ఖాళీల భర్తీ చేపడితే వాయిదా వేయాలని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ వాళ్ల ఉద్యోగాలు పోయిన తర్వాత.. వారికి నిరుద్యోగులు గుర్తుకొచ్చారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు.తమ ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. గత 10 ఏళ్లలో అధికారం కోసం పని చేసి.. ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారని బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. “మా కోసం మేము పని చేయమని.. తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడమే మా కర్తవ్యం” అని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద.. తెలంగాణ నుంచి యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్షకు ఎంపికైన 135 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ.1 లక్ష చొప్పున చెక్కులను సీఎం రేవంత్ పంపిణీ చేశారు. గత ప్రభుత్వానికి ఉన్న ప్రాధాన్యతలు ఏంటో 10 ఏళ్లు కళ్లారా చూశామని.. విద్యార్థుల ఉద్యమం వల్లే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ సమస్యను తెలంగాణలో శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తేల్చి చెప్పారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని తాను ఆశిస్తున్నట్టు చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని.. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థిక సాయం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రారంభానికి నోచుకోని నీరా ప్రాసెసింగ్ యూనిట్

**- రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 18 లోపల ప్రారంభం చెయ్యని పక్షాన నిరాహార దీక్ష**
**- సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం నందనం గ్రామంలో నీరా ప్రాసెసింగ్ యూనిట్ ను సందర్శించిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం.2021లో నందనం గ్రామంలో నీరా ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలని ప్రభుత్వంపై ఎంతో పోరాటం చేసిన పంజాల జైహింద్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన.అప్పుడున్న తెరాస రాష్ట్ర ప్రభుత్వం శ్రీనివాస్ గౌడ్ మంత్రి నందన గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా లో 29.7.2022 దాదాపు 7కోట్లతో నీరా ప్రాసెసింగ్ యూనిట్ ప్రభుత్వం నిధులు కేటాయించి శంఖుస్థాపన చేయడం జరిగినది,పనులు పూర్తయ్యాయి.సంబంధించిన మిషనరీ చేరుకుంది ఇప్పుడు ప్రారంభానికి సిద్ధంగా ఉంది.రాష్ట్రంలో ప్రభుత్వం మారింది,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా యాదాద్రి భువనగిరి జిల్లా నందనం గ్రామంలో నీరా ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రారంభించడం లేదు.గీత కార్మికుల సంక్షేమం గురించి గౌడ కులస్తుల అభ్యున్నతికై తోడ్పడాలని కోరుకుంటున్నాం,తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దయచేసి వెంటనే ఈ విషయంపై స్పందించాలి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేసి వచ్చే నెల 18 సెప్టెంబర్ 2024 లోపు ప్రారంభించాలి,లేని పక్షాన నవ సంఘర్షణ సమితి రాష్ట్రలో గౌడ సంఘాలను గీతా కార్మికులతో నందనం గ్రామం నీరా పారిశ్రామిక యూనిట్ వద్దా పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపడుతాము అని సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జాతీయ అధ్యక్షుడు సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ తెలియజేశారు.కావున తొందర్లో రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తుందని కోరుకుంటున్నాము.లేదంటే నిరాహార దీక్ష తప్పదు.నీరా పారిశ్రామిక కేంద్రాన్ని సందర్శించిన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ అధ్యక్షుడు సర్దార్ సర్వాయి పాపన్న సేన పరశురామ్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం అధ్యక్షుడు కలర్ సత్తన్న గౌడ్ మాజీ అధ్యక్షుడు పరిటాల రవి గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ నందనం మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్ నందనం గౌడ సంఘం అధ్యక్షులు కిరణ్ గౌడ్ ఉపాధ్యక్షులు పంజాల లోకేష్ పాల్గొన్నారు.

# సూరారం గ్రామంలో భక్తిశ్రద్ధలతోని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలుజి

**- నిర్వహించిన ప్రబోధ సేవా సమితి సభ్యులు**





ఎల్కతుర్తి ఆగస్టు 26 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో శ్రీరామోజు రమేష్ చారి హిమబిందు దంపతుల ఇంటి వద్ద సోమవారం రోజున త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ చక్రవర్తి శతాధిక గ్రంథకర్త ఇందు జ్ఞాన ధర్మ ప్రదాత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో హుజురాబాద్ కమిటీ శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలు 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతాయని తెలియజేశారు 26వ తేదీ సోమవారం ఉదయము 8 గంటలకు పూజా మందిరం వద్ద భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణునికి పూజా కార్యక్రమం భగవద్గీత పారాయణముతో ప్రారంభమవుతున్నట్లు తెలిపారు 28వ తేదీ బుధవారం రోజున ఊరు ఎరిగింపు కోలాట నృత్యాలతో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అప్పటివరకు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు సాయంకాలం ఆరు గంటలకు పూజా కార్యక్రమాలు భగవద్గీత శ్లోకాలు పఠనం శ్రీకృష్ణ భగవానుని మీద సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడతాయి అన్నారు ఊరు ఎరిగింపు కార్యక్రమానికి శ్రీకృష్ణ భగవానుని భక్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక వారు తెలియజేశారు

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జన్నారం మండలంలో

**- బదిలీపై వెళ్లిన అధికారులకు పదవి విరమణ పొందిన ప్రజా ప్రతినిధులకు సన్మానకార్యక్రమం**



ఖనాపూర్ నియోజక వర్గం (జన సముద్రం న్యూస్ )ఆగస్టు 26 ఖానాపూర్ నియోజక వర్గంలోనీ జన్నారం మండలంలో వివిధ శాఖలకు చెంది, మండలానికి అనేక అభివృద్ధిని కొనసాగించి, బదిలీపై వెళ్లిన అధికారులకు, జన్నారం మండల ఐదు సంవత్సరాల కాలపరిమితి పూర్తి చేసి పదవి విరమణ పొందిన ప్రజా ప్రతినిదులైనటువంటి మండల ఎంపిపి మాదాడి సరోజన, జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, ఎంపిటిసి లు, గ్రామ సర్పంచులు, ఉత్తమ అవార్డ్ గ్రహీతలకు, మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. రేపే అర్ఆర్ఎస్ పంక్షన్ హాలు నందు అందాజా పది గంటలకు జన్నారం మండల మున్నూరు కాపు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చెయనున్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖానాపూర్ శాసన సభ్యులు వెడమ బొజ్జు పటేల్ ముఖ్య అథితులుగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి జన్నారం మండల మున్నూరు కాపు సంఘం ప్రతి గ్రామ కమిటి అధ్యక్ష ,కార్యదర్శులు, వివిధ కుల సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, పలు సంఘాల, వివిధ పార్టీల నాయకులు, కార్యక్రమమునకు సరియైన సమయానికి వచ్చేసి విజయవంతం చేయగలరని జన్నారం మండల మున్నూరు సంఘం సభ్యులు కోరారు.

# షాది ఖానా చైర్మన్ ఏజాస్ ను సన్మానించిన మైనార్టీ సంఘం అధ్యక్షులు,జర్నలిస్ట్ షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలో మైనార్టీ షాదిఖానకు నూతన చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొహమ్మద్ ఎజాస్ మరియు డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ మాజీద్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ మైనార్టీ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మహమ్మద్.షానూర్ బాబా ఆధ్వర్యంలో నూతన చైర్మన్ కు, డైరెక్టర్ కు శాలువతో సత్కరించి,మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మైనార్టీ సంఘం అధ్యక్షుడు షానూర్ మాట్లాడుతూ మైనారిటీ,బడుగు బలహీన వర్గాల,ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు షాది ఖానాను అన్ని మౌలిక వసతులు కల్పించి, అందుబాటులో తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటి సంఘం నాయకులు మొహమ్మద్ జలీల్,ఆజాం, హనీఫ్, ఆరిఫ్, ఏజాజ్, సిద్దిక్, పాషా, ఇబ్రహీం,నదీమ్,ఇమ్రాన్,బియబాని, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ఆటలతో జర జాగ్రత్త

**– చిరంజీవ సామాజిక విశ్లేషకులు**

ఎలక తుర్తి ఆగస్టు 26 జనసముద్రం న్యూస్ తక్కువ సమయంలోనే లక్షల రూపాయలు సంపాదించాలనే అనే దురాశ యువతను పక్కాదారి పట్టిస్తోంది. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్, కాక్ఫైట్, తీన్మార్ పేకాట, ఇతర జూదాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ఆటల్లో రూ.లక్షలు కోల్పోతున్నారు. డబ్బులు పోగొట్టుకున్న వారు తల్లిదండ్రులకు చెప్పలేక అప్పులు తీర్చలేక, ఆర్థికంగా, మానసికంగా కృంగిపోతున్నారు. మరో దారి లేకపోవడంతో కొంత మంది ఆత్మహత్య చేసుకునే స్థాయికి వెళ్తున్నారు. ఈ ఆన్లైన్ ఆటలకు బానిసవుతున్న వారిలో 18 నుంచి 28 ఏళ్ల వారే ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. 2 బిలియన్లకు పైగా ప్రజలు ఆన్లైన్ గేమ్లకు బానిసలుగా ఉన్నారని మరియు వారిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని ఒక అధ్యయనం పేర్కొంది. అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలు ఎక్కువగా ఆన్లైన్ గేమ్లకు బానిసలవుతున్నారని కూడా వెల్లడించింది, ఎందుకంటే వారు ఎక్కువ గేమర్లు మరియు వారు తరచుగా స్క్వాడ్ అవసరమయ్యే గేమ్లు ఆడతారు. ఇటీవల పలు రాష్ట్రాలలో చోటు చేసుకుంటున్న ఘటనలు తీవ్రతకు అద్దం పడుతున్నాయి. ఆధునిక పరిజ్ఞానం మనిషి జీవితాన్ని సులభతరం చేస్తుంది. క్లిష్టమైన సమస్యలకు చక్కటి పరిష్కారం చూపుతుంది. నూతన టెక్నాలజీతో తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందే వెసులుబాటు కల్పిస్తుంది. అయితే నాణానికి మరో వైపు అన్నట్లుగా నేటి యువత టెక్నాలజీతో జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాల్సింది పోయి, అంధకారంలో కూరుకుపోతున్నది. అందుకు ఉదాహరణ ఆన్లైన్లో రమ్మీ ఆడుతూ విద్యార్థులు, యువత భవితను భుగ్గిపాలు చేసుకుంటున్నారు. విలువైన ప్రాణాలు పోగొట్టుకొని కన్నవారికి కడుపుకోతను మిగులుచ్చుతున్నారు. అవసరాల కోసం స్మార్ట్ఫోన్ వాడాల్సిందిపోయి జూదానికి వాడటంతో అనర్థాలను కొనితెచ్చుకుంటున్నారు. సరదా కోసం స్మార్ట్ఫోన్లో ఆటలు ఆడటం మొదలు పెట్టి అప్పులపాలవుతున్నారు. బెట్టింగ్కు బానిసలుగా మారుతూ జీవితాలను ప్రమాదంలో పడేసు కుంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లోని ప్రజల చేతుల్లోకి స్మార్ట్ఫోన్లు అందుబాటులోకి వచ్చాయి. అయితే పోలీసులు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్తో పాటు మూడు ముక్కలాట పేరుతో ముగ్గులోకి దింపి అందినకాడికి దండుకునే ముఠాలపై గట్టి నిఘా పెడుతున్నారు. వరుస బెట్టింగ్లకు పాల్పడుతున్న వారిని గుర్తించి కేసులు సైతం నమోదు చేస్తున్నారు. అయినా ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట పడటం లేదు. యువకులు, చిరు వ్యాపారులు సైతం బెట్టింగ్ మోజులో పడి ఉన్నదంతా పోగొట్టుకుని అప్పుల పాలవుతున్నారు. గతంలో హైదరాబాద్ కేంద్రంగా సాగే ఈ దందాలు ఇప్పుడు జిల్లాలోని అన్ని పల్లెలకూ పాకడం కలవరపెడుతోంది. నేరుగా పరిచయం లేకుండానే సెల్ఫోన్లోనే బెట్టింగ్ యాప్లు ఇన్స్టాల్ చేసుకుని యూపీఐ ఐడీలతో నేరుగా నగదు బదిలీ చేస్తున్నారు. రాష్ట్రంలో నిషేధించిన యాప్లను వీపీఎన్ సాయంతో లొకేషన్ మారుస్తూ వినియోగిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం నడిపిస్తున్నారు. కొంత మంది మైనర్లు వారి తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలు అనుసంధానం చేసి ఉన్న యూపీఐ ఐడీ ల ద్వారా పందెం కాస్తున్నారు. యువత ఈజీ మనీ కోసం కెరీర్ను సైతం ఇబ్బందుల్లోకి నెట్టి పక్కదారి పడుతున్నారు. గేమ్ను ఆడేలా ప్రోత్సహించేందుకు ముందుగా కొంత మొత్తంలో నగదును ఫ్రీగా వేస్తారు. ఆ డబ్బుతో ఆడటం మొదలు పెట్టిన వినియోగదారుడు కంపెనీ ఇచ్చిన డబ్బులు పోగా తన సొంత డబ్బు వేలకు వేలు పెట్టి ఆడేలా బానిసను చేస్తారు. ఆన్లైన్ బెట్టింగ్ల్లో డబ్బులు పోగొట్టుకుంటున్న వారి సంఖ్య కూడా భారీగానే ఉంటున్నది. పేకాట తర్వాత ఎక్కువగా ఇష్టపడే గేమ్ క్రికెట్, దాన్ని కూడా ఆన్లైన్ గేమింగ్ నిర్వాహకులు ఒడిసి పట్టుకుంటున్నారు. డ్రీమ్ 11 యాప్ పేరిట ఓ కొత్త గేమ్ను ప్రవేశపెట్టారు. ఇందులో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఇరు జట్లలోని 11 మంది నచ్చిన ఆటగాళ్లను ఎంచుకొని వారి మీద బెట్టింగ్ కట్టవచ్చు. కబడ్డీ, వాలీబాల్ వంటి గేమ్స్కు కూడా బెట్టింగ్ అదే సదుపాయం ఉంది. ఇలా విద్యార్థులు, యువత ఆన్లైన్ గేమ్స్కు బానిసలై అప్పుల పాలవుతున్నారు. క్రమంగా వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆన్లైన్ మనీ గేమ్స్ను బ్యాన్ చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కూడా నిషేధం అమలులో ఉంది. ఇలాంటి గేమ్స్ జోలికి వెళ్లి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని టెక్ నిపుణులు సూచిస్తున్నారు. చట్ట విరుద్ధమైన ఆటలు ఆడటం నేరం. అలాంటి వాటికి పాల్పడిన వాళ్లు, వాటిని నిర్వహిస్తున్న వాళ్లు, చివరకు వాటిని ప్రోత్సహిస్తున్న వాళ్లు సైతం చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదు. యువత చెడుమార్గంలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులే తీసుకోవాలి. పిల్లలు ఏం చేస్తున్నారు? రోజూ ఎక్కడికి వెళ్తున్నారనే విషయాలపై ఆరా తీస్తూ ఉండాలి. బెట్టింగుకు బానిసై యువత సకాలంలో అప్పులు తీర్చలేక తమ ప్రాణాలనే కాక తమ యొక్క తల్లిదండ్రులు బంధువుల ప్రాణాలను సైతం తీస్తున్నారు. యుక్త వయసు పిల్లలు ముఖ్యంగా 15 నుంచి 25 ఏళ్ల వారిపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలి. ఎక్కడికెళ్తున్నారు? ఎం చేస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవాలి. బెట్టింగ్ల వైపు మరలకుండా ఇతర వ్యాపకాలు ఉండేలా చూడాలి. ఇతరుల జీవితాలు ఎలా ఛిన్నాభిన్నం అవుతున్నాయో వారికి వివరించాలి. అప్పుడే ఆన్లైన్ ఆటలకు జోలికి వెళ్లకుండా యువతను కట్టడి చేయవచ్చు. సమస్య ఏమిటంటే, చాలా మంది విద్యార్థులు తమ జీవితంలోని వివిధ అంశాలలో ఆన్లైన్ గేమ్ల యొక్క ప్రతికూల ప్రభావాలను కలిగి ఉన్న ఫలితంగా ఆన్లైన్ గేమ్లను ఆడటంలో తమను తాము పరిమితం చేసుకోలేరు. ఈ ప్రభావాలు వారి ప్రవర్తన, పనితీరు మరియు ఎక్కువగా వారి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. ఇలా మానసిక, ఆర్థిక క్షోభను అనుభవిస్తూ యువత కృంగి కృషించి తనకు తానుగా చనిపోయే స్థితికి వస్తున్నాడు. అందుకే యూట్యూబ్ లలో, ఫేస్ బుక్ లలో, ఇంస్టాగ్రామ్ లో వచ్చే లింకులు తెలియని వాటిపైన క్లిక్ చేయవద్దు. అలా కూడా ఆన్లైన్ గేమ్స్ ఇన్స్టాల్ అయ్యి, నీకు తెలియకుండానే ఆ ఆటపైన మక్కువ పెరిగి డబ్బులను పోగొట్టుకునే పరిస్థితి ఉంటుంది. కాబట్టి నేటి యువతీ, యువకులు విద్యార్థులు ఆన్లైన్ ఆటల జోలికి వెళ్ళకండి. డబ్బు పెట్టి ఆడవలసిన అవసరం లేదు. బయట ఇండోర్ గేమ్స్, అవుట్డోర్ గేమ్స్ ఆడుకోవచ్చు ద్వారా మానసిక, శారీరక శ్రమ కలుగుతుంది. అందుకే ఆన్లైన్ ఆటలతో జర జాగ్రత్తగా ఉండాలి.



# గల్ఫ్ కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26( జన సముద్రం) మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడ గ్రామం లో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి దేవునిగూడెం కమిటి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చొప్పదండి దుబ్బయ్య గల్ఫ్ కార్మికుని భార్య క్యాన్సర్ తో చనిపోవాడం వల్ల నిరుపేద కుటుంబానికి గల్ఫ్ అసోయేషన్ వారు ఆర్థిక సాయం 5000 రూపాయలు 50 కిలోల బియ్యం వారి కుటుంబానికి అందజేయడం జరిగిందని వారు అన్నారు ,గల్ఫ్ లో ఉండి వేలాది రూపాయలు రాష్ట్రానికి తీసుకువచ్చిన వారి కుటుంబాల జీవనోపాధి మాత్రం కొనసాడం లేదని వారు అన్నారు రెక్క తే డొక్కాడని ఇలాంటి గల్ఫ్ కటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికుల సంక్షేమ్ కొరకు 500 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ గౌరవ ఆద్యక్షులు కునారపు భీమరాజు , అధ్యక్షులు సాంబారి రవి .వర్కింగ్ ప్రెసిడెంట్ రాగాల మల్లేష్, క్యాషియర్ ఏదెలి, సత్తన్న,ఉపాధ్యక్షులు కర్నె సురేందర్ .కార్యదర్శిలు దేసవేని గోపాల్ .కందుల మల్లేష్ .సభ్యులు కునారపు గంగాధర్, కాల్వ సాయికుమార్ ,కుశనాపెలి రాజన్న మహేష్ పాల్గొన్నారు.

# వీరభద్ర యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

**– నక్కల లక్ష్మయ్య జ్ఞాపకార్థం**
**– కుమారుడు నక్కల జగదీష్ యాదవ్ అన్నప్రసాద వితరణ.**



జన సముద్రం జిల్లా ప్రతినిధిః భువనగిరి పట్టణ స్థానిక నల్గొండ చౌరస్తాలోని రామాలయం గుడి ప్రాంగణంలో ఉన్న వీరభద్ర యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోపాలకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినవి వీరభద్ర యాదవ సంఘం అధ్యక్షులు వల్లపు బాలమల్లు ప్రధాన కార్యదర్శి నక్కల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం నుండి నవగ్రహ పూజతో ప్రారంభమై స్వామివారికి అభిషేకం, హెూమం, శ్రీ కృష్ణ వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది. కీర్తిశేషులు నక్కల లక్ష్మయ్య జ్ఞాపకార్థం కుమారుడు వీరభద్ర యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ యాదవ సంఘం నాయకులు శెట్టి బాలయ్య యాదవ్ నక్కల ఆదినారాయణ పాల్గొని అన్న వితరణ చేయడం జరిగిందిఈకార్యక్రమంలో పట్టణం పుర ప్రముఖులు ప్రజలు హాజరై స్వామి వారి దర్శనం చేసుకోవడం జరిగింది యాదవులతో పాటు అన్ని సామాజిక వర్గాల చెందిన ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు .

# గుంతల మయంగా తయారైన రోడ్డు

**– ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణిస్తున్న ప్రయాణికులు**
**– పట్టించుకోని అధికారులు**



భీమారం: మంచిర్యాల– చెన్నూర్ జాతీయ రహదారి గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కస్తూర్బా గాంధీ హాస్టల్ నుంచి జోడు వాగు బ్రిడ్జి వరకు రెండు కిలోమీటర్ల మేర పలుచోట్ల రోడ్డు గుంతలమయంగా తయారయింది. గుంతలలో వర్షపు నీరు నిలవడంతో ప్రయాణికులు ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక రాత్రి ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకోని ప్రయాణించాల్సిందే. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించి వెంటనే రోడ్డు బాగు చేయాలని గుంతలు పూడ్చాలని పరిష్కరించాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



జన సముద్రం జిల్లా ప్రతినిధిః భువనగిరిజి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో సోమవారం 1999 – 2000 సంవత్సరం చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. అలాగే అప్పటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్విని, ఏ వరలక్ష్మి, సంధ్య, రేవతి, అనిత, రాజా రెడ్డి, కవిత, అర్చన, కవిత, సంధ్య, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయంగా పిక్స్ డిపాజిట్ చేయించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 26,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన తుమ్మల మయూరి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. మయూరి ఇద్దరు ఆడపిల్లలకు ఉన్నత పాఠశాలలో 2003–2004 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని,విద్యార్థులు తమ వంతు సహాయంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయంగా పోస్ట్ ఆఫీస్ లో పిక్స్ డిపాజిట్ చేయించినారు. ఈ కార్యక్రమంలో మాధవి,శిరీష, పాల్గొన్నారు.

# తీజ్ ఉత్సవాలలో రితేష్ రాథోడ్



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలలో బిజెపి రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ పాల్గొన్నారు. బంజారా సేవా సంఘం జన్నారం మండలం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జన్నారం పట్టణంలో తీజ్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా సేవా సంఘం నాయకులు కులస్తులతో కలిసి ఆయన తీజ్ డాన్స్ చేశారు.

# రష్యా బిల్డింగ్లోకి దూసుకెళ్లిన ఉక్రెయిన్ డ్రోన్లు

రష్యాలోని సరతోవ్ ప్రాంతంలో ఉన్న 38 అంతస్తుల బిల్డింగ్లోకి ఉక్రెయిన్ డ్రోన్లు దూసుకొచ్చాయి. ఈ విషయాన్ని గవర్నర్ రోమన్ బుసర్గిన్ తెలిపారు. ఉక్రెయిన్ దాడి పట్ల వైమానిక దళాలు ప్రతిస్పందించినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో నలుగురు గాయపడగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఆదివారం రాత్రి సుమారు 20 డ్రోన్లను తిప్పికొట్టినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది.

# డాక్టర్ నారాయణ సుబ్బారావు ఆర్డికల్ చిత్రపటానికి ఘనంగా నివాళులు...





జన సముద్రం జిల్లా ప్రతినిధి, :— రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల తో ఈ కార్యక్రమం డాక్టర్ నారాయణ సుబ్బారావుఆర్డికర్ 49 వర్ధంతి జిల్లా సేవాదళ్ ఆఫీసు బోనగిరి బస్టాండ్ దగ్గర నందు పూల దండ వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్మక ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్ఎస్ఆర్డికర్ 49వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీకి మరువలేనివి దేశ స్వాతంత్ర ఉద్యమంలో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించి బ్రిటిష్ వారిని తరిమికొట్టే విధంగా కర్ర సాము కత్తి సాము గ్రామ గ్రామాన ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటిష్ పరిపాలన పై పోరాటం చేస్తూ శాంతి మార్గమున స్వతంత్రం తీసుకురావడానికి ఎంతో కృషి చేసినారు కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్ ఎస్ హార్డికర్ సేవాదళ్ వ్యవస్థాపకులు స్వతంత్ర పోరాటంలో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించి గ్రామ పట్టణాలలో అక్కడ నివసించే ప్రజలు కార్మికులు అందరినీ కలుపుకొని బ్రిటిష్ వారిని తరిమికొట్టే ప్లాన్ ప్రకారం శిక్షణ ఇచ్చుకుంటూ పోరాటం పటిష్టం చేసినారు కర్ర సాము కత్తి సామ్ ఎన్నో విద్యలు నేర్పించి బ్రిటిష్ వారి ఆగడాలను తరిమికొట్టే విధంగా విధివిధానాలు రూపొందించిన నాయకుడు డాక్టర్ ఎన్.ఎస్.ఆర్.డి.కర్ వందేమాతరం తో ముందుకు వెళ్లి అప్పటి ప్రధానిపండిత్ జోహార్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో హిందుస్థాన్ సేవాదళ్ కాంగ్రెస్ సేవాదళ్ విలీనం చేసినారు. క్రమశిక్షణ రహితంగా నడిపించుటకు పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయుటకు కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కాంగ్రెస్ సేవాదళ్ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అలాగే మన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పని చేసుకుంటూ సేవదల్ కార్యకర్తలు గ్రామ గ్రామాన కాంగ్రెస్ సేవాదళ్వాలంటరీ తయారు చేయాలి కాంగ్రెస్ పార్టీ సైనికులుగా స్థానిక ఎన్నికల్లో పనిచేయాలి రాబోయే స్థానిక ఎన్నికల్లో క్రియాశీలంగా పనిచేయాలని పనిచేయాలని జిల్లా నందు రాష్ట్రం నందు రాష్ట్ర ట్రైనింగ్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు మరియు

ఈ కార్యక్రమం నందు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ కాంగ్రెస్ వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షులు మాజీ పల్లెర్ల యాదగిరి యాదాద్రి జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు దాకురి ప్రకాష్ నాకోటి రాము వేషాల ఉమేష్ సోమ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సుధా గాని మధు గౌడ్ వల్లందాస్ హరినాథ్ నరసింహ యాదవ్ కానుగంటి ప్రేమ్ కుమార్ ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా ఆడబిడ్డలు థిజ్ పండుగ వేడుకలు





జన సముద్రం జిల్లా ప్రతినిధి:— భువనగిరి పట్టణం బంజాహిల్స్ కాలానిలో భువనగిరి పట్టణంలో వున్న బంజార ప్రజలు తీజ్ ఘనంగా జరువుకోవడం జరిగింది. తీజ్ పండుగ ఆడబిడ్డల పండుగ,పాడి పంటలు పచ్చగా వుండాలని,ఆడపిల్లలకు మంచి జరగాని గోదమలు,శనిగలు చల్లి తోమ్మిది రోజులు నిష్టతో పూజలు జరిపి విత్తనాలు మ్లెలకేత్తి పెద్దకాగానే తీజ్ ను తెంపి అక్కడ పెద్దమనుషుల పగడిలో పేట్టి ఆనందాన్ని పంచుకుంటరు. తరువాత ఆ బుట్టలను చేవురులో నిమజ్జనం చేసి ఆ నీళ్ళతో ఆడబిడ్డల కాళ్ళుకడిగి ఆశీర్వాధం తీసుకుంటరు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సీపాల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేష్ స్థానిక కౌన్సీలర్ భానోతు వెంకట్ నర్సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ,జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ,బట్టు రాంచదర్ సి పి యమ్ నాయకులు పాండు,బి ఆర్ ఎస్ నాయకులు రాజేష్ నాయక్,లక్ష్మిబాయి ,భాస్కర్ నాయక్ ,సంతోష్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగాశ్రీకృష్ణ అష్టమి వేడుకలు...





జన సముద్రం జిల్లా ప్రతినిధి:—శ్రీ కృష్ణ జన్మాష్టమి యాదవ సంఘం ఆధ్వర్యంలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎ ల్ ఆర్ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొనీ శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాదవ సోదరులతో కలసి నృత్యం చేసారు.. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే శ్రీ కృష్ణ జన్మాష్టమి వరకు మిర్యాలగూడ యాదవ సంఘంభవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని పెద్దలు బీర్ల ఐలయ్య కూడా వారి సహకారం అందించాలని వచ్చే శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు భావన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మరలా రావాలని అన్నారు .. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ యాదవ సోదరులు, కాంగ్రెస్ నాయకులు బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందనం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లో గురువందన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జంజిరాల నాగరాజు వ్యవహరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఏ .వి.ఎన్ రెడ్డి తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు రావడం జరిగింది. తపస్ ఆధ్వర్యంలో ఈ ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలు గందె జయశ్రీ,, పెనుగొండ యాకేందర్, అక్కెర శంకర్, గుడిమెల్ల సురేష్, లూనావత్ శంకర్, గట్టు రజిత, పసుల సునీత,కోడం రామస్వామి, బూరుగు కుసుమకుమారి, పోతుగంటి సరిత, కొలిపాక శ్రీనివాస్, రుద్రారం సంధ్యారాణి, కుందారపు బాల లింగం, వేముల రమేష్, వంగ ప్రతిభ, కాటూరి శ్రావణ్ కుమార్, లునావత్ మాంజి, సకినాల మహేష్, కొడిపాక రమేష్ ల ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ శ్రీ ఏ.వీ.ఎన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ. పి .ఎస్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా 317 జీవో బాధితులకు న్యాయం చేసి వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్లే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ లో ఉన్న డి. ఎ . లను విడుదల చేయాలని, అదేవిధంగా పెండింగ్లో ఉన్న బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్నటువంటి ఉపాధ్యాయ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడి బోయిన గోపికృష్ణ ,ఖమ్మం విభాగ కార్యవాహ శ్రీ చేపూరి రామచంద్రరావు ,మానుకోట జిల్లా కార్యవాహ పింగిలి శ్రీనివాసు , పులి సరోత్తమ్ రెడ్డి వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు తక్కల్ల పల్లి రవీంద్ర , పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రాగి సోమ నరసయ్య చారి, జివిలికపల్లి నరహరి, రావుల బుచ్చయ్య, భోగ నవత, వనం పద్మ అదేవిధంగా వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మేరుగు రమేష్, ఆకోజు అరుణ్ కుమార్ , దుండిగుడి సురేష్, కోడం మసూద్ రెడ్డి, బండా శ్రీనివాసరెడ్డి అమరగొండ మహేందర్, వోమా సంతోష్, మండల రాజు, కందగట్ల వెంకటరమణ , కందగట్ల వెంకటేశ్వర్లు, సామల రమేష్, తెమడ హరిబాబు, గుజరాతి శివకుమార్ ,కొండ సుధాకర్, మునుకుంట్ల మధుకర్, మొదలగువారు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం, ఆగస్టు 27, 2024

# "యాదాద్రిభువనగిరి జిల్లా లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా చోద్యం చూస్తున్న అధికారులు "







యాదాద్రి భువనగిరి జన సముద్రం జిల్లా ప్రతినిధి :- అక్రమ మట్టి రవాణా టిప్పర్లను పట్టుకున్న పోలీసులు.. కనుమరుగు అవుతున్న కొండలమ్మ గుట్టవద్ద పట్టుబడిన టిప్పర్ లారీలు తవ్విరాత్రివేళ అక్రమంగా మట్టితో పట్టుబడిన రెండు టిప్పర్ లారీలు రెవెన్యూ అధికారులకు అప్పగించిన పోలీసులు సహ సంపదను అక్రమంగా కొల్లగొడుతున్న మట్టి మాఫియాకు పోలీసులు తాము ఉన్నామని నిరూపించారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట రెవెన్యూ పరిధిలోని కొండలమ్మగుట్టకు ఎసరు పెట్టిన అక్రమ మట్టి వ్యాపారులకు పోలీసులు చుక్కలు చూపించారు. ప్రకృతిసిద్ధంగా ఏర్పడి ఉన్న కొండలమ్మ గుట్టను హిటాచీ వాహనంతో తవ్వకాలు చేసి టిప్పర్ లారీల ద్వారా మట్టిని రవాణా చేస్తున్న టిఎస్ 04 యుసి 3132 మరియు ఏపి 16 టిఎస్ 4113 నంబర్లు గల రెండు లారీలను పోలీసులు పట్టు యా దలిపిగుట్ట తహసీల్దారు కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.. సహజసంపద ను కొల్లగొడుతున్న అక్రమార్కుల పట్ల రాచకొండ జోన్ యాదగిరిగుట్ట పోలీసుల తీరును పలువురు అభినందిస్తున్నారు. దీర్ఘకాలంగా రేయింబవళ్లు మట్టి రవాణా మాసాయిపేటజి కొండలమ్మగుట్టను రవాణా చేస్తున్నా, రెవెన్యూ మైనింగ్ అధికారులు తమకేమి పట్టింపులేనట్లు ప్రవర్తిస్తున్నారని పర్యావరణ హితులు ఆరోపిస్తున్నారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు రెవెన్యూ, మైనింగ్ అధికారులకు సమాచారం ఉన్నా మామూలు వదిలేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. సహజవనరులు, ప్రకృతి సంపద పై రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పర్యావరణ హితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసన్నల్లో అక్రమ మట్టి మాఫియా కొనసాగుతుందని వారు తవ్వకాలు జరుపుతున్న ప్రాంతం పరిధిలోకి రాదంటూ రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఒకరిపై ఒకరు దోబూచులాడుతూ ప్రకృతి సంపద వినాశానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ చేసి అక్రమంగా మట్టి తరలిస్తూ ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్న అక్రమార్కులు, సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు మైనింగ్ రెవిన్యూ అధికారులు యాదాద్రి జిల్లా వ్యాప్తంగా దాడులు చేస్తే మరిన్ని అక్రమంగా దోచుకుంటున్న మట్టి మాఫియాను అరికట్టవచ్చు అని ప్రజలు అనుకుంటున్నారు.

# పాపన్న పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం సాధిద్దాం జాతీయ అధ్యక్షులు అమరవేణి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మోకుదెబ్బ జిల్లా కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలు ముగింపు సందర్భంగా జయంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం బాలరాజ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు కొండగోని రవీందర్ గౌడ్ లు పాల్గొని పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పై నాయకులు మాట్లాడుతూ :- పాపన్న గౌడ్ ఆరోజుల్లోనే అట్టడుగు వర్గాల ప్రజలను ఐక్యం చేసి మొగలు పాలకుల మెడలు వంచి రాజ్యాధికారం సాధించిన మొనగాడు పాపన్న గౌడ్ అన్నారు పాపన్న పోరాట స్పూర్తితో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు రాజ్యాధికారం కోసం పోరాడి రాజ్యాధికారం సాదించుకోవాలి అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె భద్రసేన గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి లింగాల వీర భద్రం గౌడ్, జిల్లా కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, ఓబీసీ సెల్ పట్టణ కార్యదర్శి మారబోయిన వీరన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# .యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి__ఎస్.ఐ రమేష్ బాబు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 యువత వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో ప్రయాణించాలని నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు సూచించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్స్ లో అధికారులు ఓపెన్ డ్రింకింగ్, మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ రైడ్స్ నిర్వహించడం జరిగింది..మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని ఎస్.ఐ రమేష్ బాబు ఆయా గ్రామాల్లో సోమవారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని సేవిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవించరాదని సూచించారు వ్యసనాలకు బానిసలుగా మారి ఈజీ మనీ కోసం లోన్ యాపులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని ఈతకు పలికారు. ఇతర అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో పలు ప్రదేశాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టి వాహనాల్లో గంజాయి అక్రమ బెల్లం పిడిఎస్ రైసు వంటి అక్రమ వ్యాపారాలు కొనసాగకుంట కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు అందులో భాగంగానే వాహనాల తనిఖీ చేపట్టినట్టు తెలిపారు.

# భువనగిరి సబ్రిజిస్ట్రార్ కార్యాలయంలో ట్రాన్స్ఫర్ అయిన పాత సబ్రిజిస్ట్రార్ పేరే ఇంకా వుండడం ?






యాదాద్రి భువనగిరి జన సముద్రం జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 24 వివరాల్లోకి వెళితే భువనగిరి సూరిజిస్ట్రార్ గా పనిచేసిన శ్రీనివాస్ పేరే ఇంకా ఉండడం విశేషం బోర్డు తొలిగించి కొత్త పేరు పెట్టాలన్న ఆలోచన కూడా లేకుండా పోయింది భువనగిరి సబ్రిజిస్ట్రార్ కార్యాలయం ఫైల్స్ కదలాలి అన్న డబ్బులు ముట్టజెప్పాల్సిందే అని నానుడి గతంలో ఈ ఆఫీసులో సబ్రిజిస్ట్రార్ రే అవినీతికి పాల్పడి జైలు పాలు అయ్యాడు అయినా అధికారులో చలనం లేదు ఎవరు అయినా డైరెక్ట్ గా వస్తే నానా తంటాలు పడాల్సిందే ఈ ఫైల్ సరిగా లేదని రిజెక్ట్ చేసిన సంఘటనలు ఉన్నాయి అదే ఏజెంట్ తో వస్తే మాత్రం క్షణాల్లో పనులు జరుగుతాయి అని ఆరోపణలు ఉన్నాయి ఆఫీస్ లోకి ఏజెంట్లు ఎవరు రాకూడదు అనే నిబంధన ఉన్న అవి మాకు వర్తించవు అన్నట్టు వ్యవహరిస్తున్నారు గతంలో రాత్రి సమయంలో కూడా రిజిస్ట్రేషన్లు జరిగేవి ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఈ కార్యాలయం మీద దృష్టి సారించి సామాన్య ప్రజలు డైరెక్ట్ గా వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా తోడ్పడాలని కోరుతున్నారు.

# చంద్రబాబును కలిసిన ఇమామ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రంలో ఆగస్టు 26 తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్లో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమామ్ కలిసారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పార్టీ సభ్యత్వ నమోదు కోసం క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కోసం పెట్టిన పార్టీ అని ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇప్పటికీ కార్యకర్తలు గ్రామాల్లో నిలబడి ఉన్నారని, పార్టీ నాయకత్వం పరిధిలో నమ్మకం కలిగించాలని, ప్రజలలో విశ్వాసం కలిగించాలని, పార్టీకి గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఇమామ్ కు సూచించారు

# తండ్రికి తల కొరివి పెట్టిన తనయ

## - పేదోడి అంత్యక్రియలను దగ్గరుండి జరిపించిన సామాజిక కార్యకర్త గ్రంథం సైదులు



జనసముద్రం న్యూస్// మునగాల ప్రతినిధి //ఆగస్టు 26 బరకత్ గూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుంజ ఎల్లయ్య అలియాస్ వడ్డెర ఎల్లయ్య అంత్యక్రియలు సోమవారం జరిగాయి. అతనికి కుమారుడు లేకపోవడంతో ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారిలో పెద్ద కూతురైన నాగమ్మ తండ్రికి తలకొరివి పెట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త గంధం సైదులు మాజీ వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాస్ రెడ్డి సాలె రవి గోట్టిపర్తి ప్రసాద్, బొల్లం ధనముర్తి, గుంజా వెంకన్న తదితరులు.

# కురవి వీరబాద్ర స్వామి నీ దర్శించుకున్న మోకు దెబ్బ జాతీయ కమిటీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ.. జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్. జాతీయ జనరల్ సెక్రెటరీ రగుల సిద్ద రాములు గౌడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రగుల కిరణ్ కుమార్ గౌడ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్. కురవి వీరబాద్ర స్వామి కి.. భద్రకాళి అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేశారు.....తరువాత అయ్యగార్ల సమక్షంలో జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ జనరల్ సెక్రెటరీ రాగుల సిద్ద రాములు గౌడ్ కి వేద మంత్రాలతో సన్మానం చేశారు

# కూకట్ల నారాయణ మృతి తీరని లోటు




కామేపల్లి జన సముద్రంఆగస్టు 26 : మండలంలోని పింజరమడుగు గ్రామంలో కూకట్ల నారాయణ మరణించినాడు. మృతి పార్టీకి తీరని లోటు అని తెలిపినారు అనంతరం పార్థివ దేహని కి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి గారు వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ గారు కామేపల్లి మండలం సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు గారు మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య గారు తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన కంభంపాటి



జనసముద్రంన్యూస్, ఆగస్టు 26, పల్నాడు జిల్లా, మాచర్ల. టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీ కృష్ణుడు భువిపై అవతరించిన ఈ పర్వదినాన ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు , ఎన్డీయే కూటమి నాయకులకు, కార్యకర్తలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీపీఎం పార్టీ కోసం అనసూర్యమ్మ చేసిన త్యాగం మరువలేనిది...

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి...



జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి ఆగస్టు 26 సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ కోసం కామ్రేడ్ ముదిరెడ్డి అనసూర్యమ్మ చేసిన త్యాగం మరువలేనిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముదిరెడ్డి అనసూర్యమ్మ కుటుంబాన్ని వారు ఈరోజు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనసూర్యమ్మ కుమారులు కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి కామ్రేడ్ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న క్రమంలో హత్యలకు గురైన మొక్కవోని ధైర్యంతో ఆమె పార్టీ కోసం పని చేశారని అన్నారు.కుమారులు భర్త చనిపోయిన తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన మహా యోధురాలు అనసూర్యమ్మ అని పేర్కొన్నారు.పార్టీ కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన అనసూర్యమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. అనసూర్యమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కోట గోపి సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి శాఖ కార్యదర్శి మారం వెంకటరెడ్డి అనసూర్యమ్మ కుమారులు ముదిరెడ్డి విద్యాసాగర్ రెడ్డి కూతురు బోళ్ల శోభ యువజన నాయకులు సాయి తేజ,సూర్య తేజ,కోట చిన్న గోపి తదితరులు ఉన్నారు.

# బిల్డర్ సోమయ్య అక్రమ నిర్మాణం.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:26) కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ లో గల్లీ గల్లీలో చూసిన బహుళ అంతస్తులు మరియు అక్రమ కట్టడాలు కనీసం ఇంటి ముందు బైక్ పార్క్ చేసుకుంటే ఇంకొక వెహికల్ వెళ్లే పరిస్థితి లేకుండా ఉంది. ఇటీవల ఆల్విన్ కాలనీ ఫస్ట్ ఫేస్ లో కేఎల్ బార్ వెనుకవైపు ఒక బహుళ అంతస్తు నిర్మించారు. సోమయ్య అనే బిల్డర్ ఈ బహుళ అంతస్తు నిర్మించారు. ఎలాంటి సెట్ బ్యాగులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టి భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదం వచ్చినా ప్రాణాలు కాపాడుకునే పరిస్థితిలో కూడా లేదు. హైడ్రా రంగంలోకి దిగిన కూడా బిల్డర్లకు మాత్రం ఏమాత్రం వెన్నులో వణుకు పుట్టడం లేదు. దీనికి ఎలాంటి సెట్ బ్యాక్ గాని వదలకుండా భవన నిర్మాణాన్ని చేపట్టారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా ఈ విషయం తెలిసిందే అయినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అక్కడి స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఇలాంటి బహుళ అంతస్తుల నిర్మాణాలను సరిగ్గా నియమాలను అనుసరిస్తూ కట్టేలా వారు చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నల్లగొండ డిఎంహెచ్ఓ సీజన్ వ్యాధుల పట్ల గా ఉండాలి.





ఆగస్టు 26 (జనసముద్రంన్యూస్ చింతపల్లి ) గ్రామాల్లో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ అన్నారు.చింతపల్లి మండలం విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. డెంగ్యూ కేసుల గురించి వాకబు చేసి,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇళ్లను సందర్శించి డెంగ్యూ సోకితే బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రజలు ఆరోగ్యసూత్రాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. దోమల నివారణకు డ్రైనేజీల్లో మందు చల్లించాలని ప్రత్యేకాధికారులు, పంచాయతీ, వైద్యసిబ్బందికి సూచించారు.వారివెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కేస రవి పీహెచ్సీ వైద్యాధికారి డా.వంశీకృష్ణ తో పాటు పిహెచ్సి సిబ్బంది వున్నారు..

# ఇరవైండి గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ జనసముద్రం న్యూస్ ( ఆగస్టు 26) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవైండి గ్రామంలో ప్రతి ఏటా హిందూ సాంప్రదాయం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యత, కన్నయ్య లీలల కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయం కాలం శ్రీ కృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యం పెడతామని గ్రామస్తులు తెలిపారు ఊయలలు కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ భక్తి పాటలు, కీర్తనలు పాడతారు. వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి మరీ వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారనీ గ్రామస్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పిల్లలు పాల్గొన్నారు

# పాము కాటుతో వ్యక్తి మృతి.. దుస్తుల్లో దాగి ఉన్న విషసర్పం



బీహార్‌లోని బెగుసరాయ్ జిల్లా కుంభీ గ్రామంలో తాజాగా షాకింగ్ ఘటన జరిగింది. ఆవుకు మేత సేకరిస్తున్న సమయంలో ధర్మవీర్ యాదవ్ (41) అనే వ్యక్తి పాము కాటు వేసింది. ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో ఆయన చనిపోయాడు. అయితే ఆయన దుస్తుల్లో ఆ పాము 16 గంటల పాటు దాగి ఉంది. ధర్మవీర్‌కు అంత్యక్రియల సమయంలో చితికి మంటలు పెడుతుండగా పాము కనిపించింది. పామును గ్రామస్థులు వెంటనే చంపేశారు.

# తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు పాలకవర్గాన్ని వెంటనే నామినేట్ చేయండి.

**– రాష్ట్ర ప్రభుత్వానికి గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి.**



జన సముద్రం ఆగస్టు 25 బ్యూరో చీఫ్ టి జి & ఏ పి. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి అనేక రాష్ట్రస్థాయి కార్పొరేషన్ లకు పాలకవర్గాలను నియమించడం జరిగింది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు నూతన పాలకవర్గ నియామకం జరగకపోవడంతో సంక్షేమ పరిషత్ ద్వారా సంక్షేమ పథకాలను ఆశిస్తున్న అనేకమంది బ్రాహ్మణ సమాజ ప్రజలు పథకాలు అందక మనోవేదనకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శాసనసభ వ్యవహా రాలు ఇతర ఉన్నత శాఖలు నిర్వహిస్తున్న శ్రీధర్ బాబు ఈ విషయంలో వెంటనే స్పందించి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన కార్యవర్గాన్ని వెంటనే నియమించాలని కోరుతున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి బి. రామాచార్యులు ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. దేవాలయాల ధర్మకర్తల మండళ్లు మరియు ఇతర నామినేటెడ్ పోస్టుల నియామకంలో బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ శర్మ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్లో కూడా నామినేటెడ్ పోస్టులలో బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి రవికుమార్ శర్మ విజ్ఞప్తి చేశారు

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:26) శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్పల్లి కమలప్రసన్న నగర్ కాలనీ లోని ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిధిగా ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులందరితో కలిసి అభిషేకాలు అర్చనలతో హరే రామ హరే కృష్ణ సంకీర్తనలతో స్వామి వారిని ప్రార్థించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యశోదా శ్రీకృష్ణుని ఆశీర్వాదం ఎల్లవేళలా మనందరిపైన ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియచేసారు. కృష్ణాష్టమి పండుగను అత్యంత సుందరంగా మరియు ఘనంగా నిర్వహించిన కూకట్ పల్లి ఇస్కాన్ ఆలయ పెద్దలకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ఆలయ ప్రెసిడెంట్ మహాశృంగదాసు, జై శ్రీ కృష్ణ ప్రభు జి, మనోజ్ ప్రభు జి, శ్రీవాణి మాతాజీ, సునీల్ రాటి ప్రభు జి, డి.నరసింహులు, కె.శ్రీనివాస్, పోశెట్టిగౌడ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ చక్రధరి నగర్ నూతన అసోసియేషన్ ను అభినందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:26) ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శ్రీ చక్రధరి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ చక్రధరి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా శ్రీ చక్రధరి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్రధరి కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు ,జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, ట్రెజరర్ శ్రీనివాస్, కమిటీ మెంబర్స్ రామేశ్వరరావు, రమేష్, శ్రీధర్ రెడ్డి, చిన్న శివయ్య, శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా జయంతిని ఘనంగా జరిపిన ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్




కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:26) సోమవారం నాడు మదర్ థెరీసా జయంతి సందర్భముగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మదర్ థెరిసా పటమునకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా గారు ఆగస్టు 26 -1910 న జన్మించారు . ఇండియాకి 1928 లో 18 సంవత్సరం తర్వాత కోల్కతాకి వచ్చి వివిధ రకాలైన రోగులకి సాధక బాధలను చూసి తట్టుకోలేక చలించి నిస్వార్థమైన సేవా కార్యక్రమములు మనదేశంలోనే కాక ప్రపంచంలోను చేయడం జరిగిందని , మన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మదర్ థెరిసా స్ఫూర్తితో అనేక సామాజిక కార్యక్రమాలు మరియు సేవలు నిరంతరం చేస్తున్నారని మానవతా దృక్పథంతో జన సైనికులు వీర మహిళలు మరియు ప్రజలందరూ తమకు తోచిన సేవా కార్యక్రమాలు చేయవలెనని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్లు ,డివిజన్ ప్రెసిడెంట్లు, జనసైనికులు ,వీర మహిళలు పాల్గొన్నారు.

# జన్నారం మీదుగా భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ( జన సముద్రం) ఆగస్టు 26 భారీ వాహనాలకు అనుమతి ఇచ్చేలా చూడాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు జన్నారం పట్టణంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. సోమవారం నాడు మధ్యాహ్నం జన్నారం పట్టణం లో పాయల శంకర్ ఎమ్మెల్యే అభయారణ్య ఆంక్షలు ఎత్తివేయాలని మరియు భారీ వాహనాలు జన్నారం మీదుగా అదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల్ వైపు లకు పోయే విధంగా అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది భారీ వాహనాల అనుమతి లేకపోవడంతో ప్రజలకు ఉపాధి దొరకడం లేదని చెప్పినారు, భారీ వాహనాలు రావడం వలన జన్నారం పట్టణంలో వ్యాపార అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు, అలాగే ఆంక్షలు ఎత్తివేసి అభయారణ్య ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు సామాజిక విశ్లేషకులు భూమా చారి, దాసరి తిరుపతి, కొండపల్లి మహేష్, బిజెపి నాయకులు గోలిచంద్, తదితరులు ఉన్నారు.

# శ్రీ శ్రీ సద్గురు మౌన స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు







జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామంలో శ్రీ శ్రీ సద్గురు వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురస్కరించుకొని శ్రీకృష్ణుడి విగ్రహాన్ని వేద పండితులు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రోటి కూడా గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆస్పత్రులు గురక సమస్యకు చికిత్స.




కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:26) పంజాగుట్ట–హైదరాబాద్ లోని నిమ్స్లో గురక సమస్యలకు చికిత్స ప్రారంభం చేయనున్నారు. గురక సమస్యకు చికిత్స అందించేందుకు హైదరాబాద్ నిమ్స్ లో ప్రత్యేక ల్యాబ్ సిద్ధమవుతోంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే నాలుగో వంతు ఖర్చుతోనే ఈ సేవలందిస్తామని డైరెక్టర్ డా.బీరప్ప తెలిపారు అధిక బరువు, ధూమపానం, మద్యపానం అలవాట్లు, శ్వాస నాళాల్లో అడ్డంకులు గురకకు దారి తీస్తాయి అన్నారు. దీనివల్ల కొన్నిసార్లు మెదడుకు ఆక్సిజన్ ఆగిపోయి పక్షవాతం వచ్చే ముప్పు ఉంటుందని తెలిపారు. త్వరలో ఈ ల్యాబ్ ప్రారంభించి బాధితులపై అధ్యయనం చేసి, చికిత్స అందించనున్నారు శుభవార్త తెలిపారు.

## అంగన్వాడీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు, వేషధారణలో అలరించిన చిన్నారులు



జనసముద్రం ఆగస్టు 26: డిండి:– శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్(1) లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు గోపిక,కృష్ణుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ బల్మూల చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి పండుగ వేడుకలను చిన్నారులతో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్ నాగమణి, రజిత,పుష్పలత,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా తీజ్ ఉత్సవాలు

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 26 ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తిజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కున్నారు ఖానాపూర్ నియోజక వర్గంలోని పెంబి .కడెం .ఖానాపూర్. జన్నారం. ఉట్నూర్ దస్తురాబాద్ ఇంద్రవెల్లి. సిరికొండ. మండలాలలో బంజారా సేవాలాల్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో తేజ్ ఉ



త్సవాలని ఘనంగా పురస్కరించు కున్నారు ఈ సందర్భంగా వారు స్థానిక శ్రీ సంత్ సేవాలాల్ జగదాంబ దేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే లంబాడి మహిళలు చేసిన సాంప్రదాయ నృత్యాలు అందరిని ఆకర్షితులను చేశాయి

# విశ్వమాత మధర్ థెరిస్సా గారి 115వ జయంతి పురస్కరించు కోని పాల్వంచ పట్టణ పరిధిలోని కె.టి



జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ x.పి.యస్. "సి" గెట్ దగ్గర గల ప్రాజెక్టు హస్టల్ నందు గల విశ్వమాత గారి విగ్రాహామునకు కటుకూరి అక్షయ స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మధర్ థెరిస్సా గారి విగ్రహామునకు పాలభిషేకము చేసి పూల వేసి కేక్ కటింగ్ చేసినారు మధర్ థెరిస్సా గురించి కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ, కడు పేదల పెన్నిధి మధర్ థెరిస్సా, అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న కరుణమయి మధర్ , కుష్టు రోగులకు సేవాలు చేసిన సహృదయురాలు థెరిస్సా, వికాలంగులకు , నిరాశ్ర యులకు , క్షతగ్రస్తులకు మధర్ థెరిస్సా చేసిన సేవలు చిరస్మరణీయం , ఆమే చేసిన సేవాలు వేళ కట్ట లేనివి మధర్ థెరిస్సా 45 సంవత్సరాలు ఆమె చేసిన సేవాలు ఎంతో గొప్పవి , మధర్ తన యావజ్జీవితన్ని పెద ప్రజల శ్రేయస్సు కోసం అర్పించినారు మధర్ థెరిస్సా జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం మధర్ థెరిస్సా జయంతికి "మా" కటుకూరి అక్షయ స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి జరుపు కోవటమనేది చాలా చాలా సంతోషముగా భావిస్తున్నను మాతృ మూర్తి పేరు గాంచి విశ్వమాత గా పిలుస్తున్న మధర్ థెరిస్సా అని కటుకూరి అక్షయ స్వచ్చంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మాట్లాడినారు విశ్రమించిన అమె పాధభి వందనములు తెలియ జేసినారు ఈయొక్క మధర్ థెరిస్సా జయంతి వేడుకలలో స్వీట్లు పంపిణీ చేసినారు మధర్ థెరిస్సా జయంతి వేడుకలలో పాల్గొన్నవారు కటుకూరి వేంకటేశ్వర్లు , మహేష్, భిక్షపతి, గఫార్ , జర్పుల సెట్ రామ్, లచ్చు, మోహన్, వేంకటేశ్వర్లు , మల్లిఖార్జున్, కటుకూరి రేణుక, బర్ల విజయ, కిన్నెర శిరోమణి, హలివేలు , బాణోతు లీలా , మోకాళ్ళ మంగ, తదితారులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటకు హైడ్రా స్థాయి మిషన్ రావాలంటున్న ప్రజలు!

**– కబ్జా కోరల్లో చెరువులు కుంటలు ప్రాజెక్టులు?**
**– దొంతికుంట చెరువు రూపురేఖలే మార్చిన కబ్జాదారులు?**
**– పెదవాగు ప్రాజెక్టులో వంద ఎకరాలకు పైగా కబ్జా?**
**– పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా మంజూరు చేసిన రెవెన్యూ?**
**– హైడ్రా స్థాయి మిషన్ తోటే వెలికితీత సాధ్యమంటున్న ప్రజలు!**



అశ్వారావుపేట జన సముద్రం న్యూస్ : హైదరాబాద్ నగర పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) మిషన్ పలు ప్రాంతాల్లో ప్రజలను ఆకర్షిస్తోంది. చెరువులు గుంటలను కబ్జాలు చేసి అవినీతి అధికారుల అండతో కోట్లు గడిస్తున్న రియల్టర్లు, రాజకీయ నాయకులు, గుత్తేదారుల భరతం పడుతున్న హైడ్రా మిషన్ తమ ప్రాంతాల్లో కూడా విస్తరిస్తే బాగుండని ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. అశ్వారావుపేట మండలంలో కబ్జాకు గురైన దొంతికుంట చెరువు, అంకమ్మ చెరువు, అనేక పంట కాలువలు, కుంటలు, పెదవాగు ప్రాజెక్టు, ప్రభుత్వ స్థలాలు ఇలా అనేక ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ భూములను చెరువులను కుంటలను ఆక్రమించుకొని అవినీతి అధికారులు అండదండలతో రిజిస్ట్రేషన్లు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించుకుని సామాజిక ఆస్తిని అనుభవిస్తున్నారని, ఇటువంటి వాటిని నిరోధించాలని గత 30 40 సంవత్సరాలుగా ప్రజలు ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోగా కబ్జాలు ఆగకపోగా మరింత పెచ్చుమీరగుతున్నాయని, అశ్వారావుపేట దొంతికుంట చెరువు 35 ఎకరాల విస్తీర్ణం నుండి 12 ఎకరాల స్థాయికి పడిపోయిందని, ఇప్పటికీ పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు, పెద్ద పెద్ద కట్టడాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, చెరువు మధ్యలో ప్రహరీ గోడ నిర్మాణం కూడా చేశారని, విరామం లేని కబ్జా దొంతికుంట చెరువులో కొనసాగుతుందని, అంకమ్మ చెరువు శివారు ముంపు ప్రాంతాన్ని కూడా కొందరు పెద్దల ముసుగులో ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్లు పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా సాధించారని, అశ్వారావుపేట పట్టణం మరియు చుట్టుపక్కల అనేక పంట కాలువలను తుడిచిపెట్టి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చారని, పెదవాగు ప్రాజెక్టులో సుమారు 100 ఎకరాలు పైగా ప్రాజెక్టు భూమిని ఆక్రమించి రాజకీయ అండదండలతో ధన బలంతో అనేకమంది పట్టాలు చేయించుకున్నారని, ఇలా చాలా భూమి కబ్జాకు గురి కావటం వలన పెద్దవాకు ప్రాజెక్టు కొట్టుకోవడానికి కారణమైందని, ఇటువంటి వాటికి హైదరాబాదులో ఏర్పాటుచేసిన హైడ్రా స్థాయి మిషన్ ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తే ఇటువంటి ఆగడాలను అరికట్టవచ్చని ప్రజలు పుంకాలు పుంకాలుగా చర్చించుకోవడం గమనార్హం. ఆశ్వారావుపేట పట్టణంలో కూడా 30 40 సంవత్సరాల క్రితం నక్షాలు మ్యాపులు ఆధారంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను వెలికి తీయాలని, ప్రభుత్వ ఆస్తులను కబ్జాల పేరుతో కైంకర్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని సామాజిక ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## మహాదేవపూర్ లో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**– స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన స్వర్ణగిరి ఆలయ వ్యవస్థాపకులు మానేపల్లి రామారావు**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలోని అక్కన్న మాదన్న దేవాలయం,శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.స్వామివారికి స్వర్ణగిరి ఆలయ వ్యవస్థాపకులు మానేపల్లి రామారావు మరియు వారి కుమారుడు మురళీకృష్ణ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామివారికి పల్లకి సేవ చేసి తరువాత స్వామివారిని ఉయ్యాల వేసి మహిళలు ఉయ్యాల పాటలు పాడారు..
ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీమన్నారాయణ, ఈవో రుద్రO వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్,కందాడి రవణమ్మ బాలిరెడ్డి,జస్వంత్ సింగ్, వేణుగోపాల్, భూపాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, కృష్ణ, స్వామి, బాలకృష్ణ, కర్ణాకర్ రెడ్డి, రవీందర్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# థర్డ్, ఫోర్త్ ఎస్టేట్ల సహకారం అవసరం, ఎస్సై వి.చంద్రశేఖర్



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఆగస్టు 26, కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చంద్రశేఖర్ ను అభినందిస్తున్న కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ సభ్యులు. ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని, పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా నిర్వహించడానికి థర్డ్ ఎస్టేట్ గా పేర్కొనబడే సామాన్యులు, ఫోర్త్ ఎస్టేట్ గా పేర్కొనబడే ప్రెస్ సహకారం ఎంతైనా అవసరమని ఎస్ఐ వి చంద్రశేఖర్ పేర్కొన్నారు. కొయ్యలగూడెం ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా స్టేషన్లో సోమవారం కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘాతో పనిచేస్తామన్నారు. పేకాట, కోడి పందాలు వంటి జూద క్రీడలు జరగకుండా చూస్తామని, జూద క్రీడలు ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖకు సహకరించి లా అండ్ ఆర్డర్ అమలకు కృషి చేయాలని సభ్యులను ఈ సందర్భంగా ఎస్సై కోరారు ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరవరపు నివాస్ గౌరవ సలహాదారు జి డి ప్రసాద్ ప్రెస్ క్లబ్ గౌర వ అధ్యక్షుడు చిటికిన రమేష్ ప్రధాన కార్యదర్శి జొన్నకూటి మహేష్. ఉపాధ్యక్షుడు మన్నె దుర్గా యాదవ్ , సభ్యులు ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన భవనాశి వెంకటేశ్వర్లు (కస్ కస్)



జనసముద్రంన్యూస్, ఆగష్టు 26, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. మాచర్ల పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ నూతన చైర్మన్ గా భవనాశి వెంకటేశ్వర్లు (కస్ కస్) ని దేవస్థాన కమిటీ సభ్యులందరూ ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవనాశి వెంకటేశ్వర్లు గతంలో కమిటీలో క్యాషియర్ గా పనిచేసి సీనియారిటీ పరంగా ఈ సంవత్సరం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, సూరే యల్లమంద, మారం వాసు, పోలా సత్యనారాయణ (పియస్ ఆర్), కొత్త మాసు బ్రహ్మారావు, కంభంపాటి అనిల్ కుమార్, కంభంపాటి చంటి, మాజీ యూత్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ మరియు మాజీ అధ్యక్షులు ఆత్మకూరి పూర్ణచంద్రరావు ,కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం ప్రశంసా పత్రము అవార్డు గ్రహీత ప్రసాద్ కు ఆత్మీయ ఘన సత్కారం



జనసముద్రంన్యూస్, ఆగష్టు 26, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. ది.25-8-2024 న ముటుకూరు గ్రామంలోని ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ,ఉత్తమ సేవా పురస్కారం ప్రశాంసా పత్రము అవార్డు గ్రహీత కుక్కమూడి ప్రసాద్ కు ముటుకూరు ఆంధ్ర యువాంజిలికల్ లూథరన్ చర్చ్ ( ఏఇఎల్ సి) పాస్టర్ కటికల యేసుదానం, పాస్టర్ అమ్మ మరియు సంఘస్తుల ఆధ్వర్యంలో పూలమాలలు మరియు శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముటుకూరు ఏఇఎల్ సి పాస్టర్ కటికల యేసుదానం మాట్లాడుతూ ఆగస్టు 15 న నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియం నందు జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణబాబు గారు,జాయింట్ కలెక్టర్ సూరజ్ , డీఆర్ఓ, మరియు పలనాడు జిల్లా ఎస్పీ ఉన్నత అధికారులు సమక్షంలో పౌరసరఫరాల శాఖ మాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారి చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం ,ఉత్తమ ప్రశంస పత్రం అవార్డు అందుకోవడం అభినందనీయమని, మన గ్రామానికి సంఘానికి ఎంతో పేరు ప్రసాద్ తీసుకోవచ్చాడని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు. పాస్టర్ కుక్కమూడి ప్రతి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రసాద్ కు ఇలాంటి ఉత్తమ సేవ అవార్డులు రావటం అందరూ గర్వించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పులివెందుల అన్నారావు, సీనియర్ డెలిగేట్ మాచర్ల సామేలు కుక్కమూడి రత్నం ముటుకూరు జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, కుక్కమూడి ఏసోబు మాట్లాడారు ప్రసాద్ ను అభినందించడం జరిగింది. తదనంతరం సన్మాన గ్రహీత కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఉత్తమ సేవా పురస్కారం ప్రశంసా పత్రం అవార్డు రావడం పట్ల ఈరోజు నన్ను పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించిన ముటుకూరు ఆంధ్రా ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం పాస్టర్ దంపతులకు మరియు సంఘస్తులకు బంధువులు, శ్రేయోభిలాసులకు కృతజ్ఞతలు తెలియజేసినందుకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాచర్ల ఇశ్రాయేలు, మాచర్ల పురుషోత్తం,సంఘ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం స్వీట్లు పంచుకోవటం జరిగింది.

# శాంతి, సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ తెరిసా జీవితం అని కొనియాడిన మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు.

జనసముద్రంన్యూస్,మాచర్ల ఆగస్టు 26. పల్నాడు జిల్లా, మాచర్ల . పట్టణంలో మదర్ థెరిస్సా 114 జయంతిని పురస్కరించుకొని, మదర్ థెరిస్సా సేవాసమితి మాచర్ల వారు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు మదర్ థెరిసా సేవలను కొనియాడుతూ శాంతి, సహనం, ప్రేమకు ప్రతిరూపాలు అని చెప్తూ మదర్ థెరీసా జీవితం మనందరికీ ఆదర్శం కావాలని కొనియాడారు. ఈ సమావేశంలో మదర్ తెరిసా సేవాసమితి అధ్యక్షులు గాదె కిరీట్ రెడ్డి మాట్లాడుతూ... మదర్ థెరీసా గురించి చెబుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న, అదే విధంగా మంచి పని కి మించిన పూజ లేదు మానవత్వానికి మించిన సంపద లేదు, అని చెప్తూ మనిషికి మరణము ఉ ంటుంది కానీ మానవత్వానికి మరణము లేదు అని చెప్తూ, మదర్ థెరీసా జీవితము మనందరికీ ఆదర్శం కావాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖ లాయర్ నాగిరెడ్డి మాట్లాడుతూ మనము కూడా చేతనైనంత సహాయము వృద్ధులకు మరియు అనాధలకు సేవ చేయాలని చెప్పారు. ఈ సమావేశానికి ముత్యాల పాపిరెడ్డి, కసిరెడ్డి శాంతిరెడ్డి, రిటైర్డ్ టీచర్ చంద్రయ్య, కేలం ఆదినారాయణ, ఉప్పుతోళ్ల రమేష్ , జె. శ్రీనివాసరావు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు




# ఘనంగా జరిగిన కొర్వి కృష్ణ స్వామి జయంతి ఉత్సవాలు



జనసముద్రంన్యూస్, ఆగష్టు 26, హైదరాబాద్. జేబీఎస్ వద్ద కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 131వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇక్కడికి రాష్ట్రం నలుమూలల నుంచి ముదిరాజ్ బంధువులందరూ మరియు ప్రముఖులందరూ ముఖ్య నాయకులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అన్నదానం సమాజం అధ్యక్షులు మరియు కోలి అఖిల భారత సంఘం ఉపాధ్యక్షులు రోటం భూపతి ముదిరాజ్, బండ ప్రకాష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన చిరుమామిళ్ళ



జనసముద్రంన్యూస్, ఆగష్టు 26, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల నియోజకవర్గ ప్రజలకు, ఎన్డీయే కూటమి నేతలకు మరియు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధుబాబు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిని కాపాడటానికి, చెడును అంతమొందించటానికి శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారు. చిన్ని కృష్ణుని జన్మాష్టమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. దైవమై రక్షిస్తూ, గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై వెన్నంటి నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందమయ జీవితం గడపాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# మహిళలకు సారె పంపిణీ



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఆగస్టు 26, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని తూర్పు పేట రామాలయం వద్ద మహిళా భక్తులకు సారె పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అరవై ఐదు సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమద్ ఆలయంలో సంవత్సరం నుండి ప్రతి మంగళవారం యాభై మందికి పైగా మహిళలు పారాయణ నిర్వహిస్తున్నారన్నారు. వీరినందరినీ సత్కరించాలనే ఉద్దేశంతో ఆలయ కమిటీ సభ్యులు మహిళలందరికి ఈసన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుందరకాండ,హనుమాన్ చాలీసా, సకల దేవతా పారాయణలు నిర్వహిస్తూ తమ ప్రాంతంలో ఆధ్యాత్మికతను మహిళా మణులు పెంపొందించారని కమిటీ పెద్దలు పేర్కొన్నారు. పసుపుకుంకుమలు, మట్టి గాజులతో పాటుగా వస్త్రాలను సారెగా సమర్పించారు.

# ప్రవేశం కల్పించాలంటున్న హాస్టల్ విద్యార్థులు



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఆగస్టు 26, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ప్రవేశం కల్పించాలని విద్యార్థులు పలువురు ఉన్నతాధికారులకు సోమవారం దరఖాస్తులు చేసుకున్నారు. వివరాలలోకి వెళితే కొయ్యలగూడెం పరిధికి చెందిన ప్రభుత్వ బీసీ సంక్షేమ బాలుర కళాశాల హాస్టల్ అంకాల గూడెం ప్రవేట్ భవనంలో నిర్వహిస్తున్నారు. అయితే ప్రవేశం కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నప్పటికీ తమ సమస్య పరిష్కారం కాలేదని దీంతో ప్రైవేటు హాస్టల్లో సొమ్ములు చెల్లిస్తూ గడపాలిసి వస్తోందని దరఖాస్తులలో ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు ఒకప్పుడు అరవై మందికి పైగా ఉండే బాలుర కళాశాల హాస్టల్ లో ఈరోజు కనీసం ఇరవై మంది కూడా ఉండటం లేదని స్థానికులు పేర్కొన్నారు. ప్రతిరోజు హాస్టల్ లో అడ్మిషన్ కోసం పదిమంది వరకు వస్తున్నారని వారికి అవకాశం లేకపోవడంతో వెన్ను తిరుగుతున్నారని వారు అన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యలకు సంబంధించి ప్రథమ సంవత్సరం కొందరు ద్వితీయ సంవత్సరం కొందరు పూర్తి చేసి ఉన్నామన్నారు. తృతీయ సంవత్సరం కూడా పూర్తి చేయాల్సి ఉంది అని విద్యార్థులు పేర్కొన్నారు. అయితే హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో తమ చదువు అగమ్య గోచరంగా మారింది అని దీనికి సంబంధించి అధికారులను వివరణ అడుగుతుంటే మాటదాట వేత వైఖరి అవలంబిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వెట్రి సెల్వి, బీసీ సంక్షేమ అధికారి నాగరాణి, (ఏలూరు), ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలకు వారు దరఖాస్తులు పెట్టుకున్నారు.

# నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, ఆగష్టు 26, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్! దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ అంటే దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీ కృష్ణుడు భువిపై అవతరించిన ఈ పర్వదినాన ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు , ఎన్డీయే కూటమి నాయకులకు, కార్యకర్తలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన కొమెర



జనసముద్రంన్యూస్, ఆగష్టు 26, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీ కృష్ణుడు భువిపై అవతరించిన ఈ పర్వదినాన ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు , ఎన్డీయే కూటమి నాయకులకు, కార్యకర్తలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నారా లోకేష్ బాబు బ్రాహ్మిణుల పెండ్లి రోజు సందర్భంగా గొప్ప అన్నదానం




రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్ ఆగస్టు 26 ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, అప్పారావు సర్కిల్, కాశీనగరం నందు ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో 26 -8 -2024 తేదీన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు బ్రాహ్మిణుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యువ తెలుగుదేశం పార్టీ నాయకుడు పాణ్యం లోకేష్ బాబు వృద్ధులకు, వికలాంగులకు, బాల బాలికలకు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వివిధ రకాల వంటలతో స్వీట్లు, పండ్లు మొదలైన వాటితో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమమును బాటసారులు మరియు ప్రజలు సద్వినియోగం చేసుకొని సుమారు 200 మందికి పైబడి భోజనం చేశారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పాణ్యం లోకేష్ బాబును అభినందించారు. ఇలాగే ఎవరైనా కుల మతాలకు పార్టీలకు అతీతముగా అన్నదానం జరిపించదలచినచో వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించ వలయును.

**9703105755, 9014184279, 9030068619.**

# ఈనెల 28న విజయవాడలో జరిగే భూమి బాధితుల రాష్ట్ర సదస్సులో బాధితులంతా పాల్గొనండి : సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్




జనసముద్రంన్యూస్ , ఆగష్టు 26,పల్నాడు జిల్లా, నరసరావుపేట . పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో భూదందాలు, ఆక్రమణలు జరిగాయని ఆ బాధితులు అనేక మంది ఉన్నారని వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 28వ తేదీన భూ బాధితుల రాష్ట్ర సదస్సు జరుపుతోందని, ఈ సదస్సు లో బాధితులందరూ పాల్గొనాలని, సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నియోజకవర్గాలలో అధిక ధరలకు నిరసనగా కార్యక్రమాలు జరపాలని 6వ రతేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని.ఇటీవల జరిగిన ఎసెన్షా ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులకు సంబంధించి ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న భూ బాధితులందరూ విజయవాడలో ఈనెల 28న జరిగే రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా రైతుసంఘం కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐటియుసి నాయకులు వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెళ్తూ మరికొందరు.. నెత్తురోడిన రహదారులు

వైఎస్ఆర్ జిల్లా రోడ్లు నెత్తురోడాయి. సోమవారం రెండు వేర్వేరు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. చింతకొమ్మదిన్నె పరిధిలో.. కంటైనర్, కారు పరస్పరం ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులతో పాటుగా.. కంటైనర్ డ్రైవర్ చనిపోయాడు. అయితే కారులో వెళ్తున్న వారిని చక్రాయపేట మండలం కొన్నేపల్లికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. వీరంతా బంధువుల అంత్యక్రియలకు హాజరై.. తిరిగి వెళ్తున్న సమయంలోనే ఈ ఘోరం జరిగినట్లు తెలిసింది. అటు చనిపోయిన కంటైనర్ డ్రైవర్ వివరాలను తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు. మరోవైపు అంత్యక్రియలు వెళ్లి తిరిగి వస్తూ నలుగురు చనిపోవటంతో కొన్నేపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల బంధువుల ఆక్రందనలతో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం వద్ద ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది. అయితే ప్రమాదానికి కారు డ్రైవర్ కారణమా.. లేదా కంటైనర్ నిర్లక్ష్యం కారణమా అనేది తెలియాల్సి ఉంది. మరోవైపు వైఎస్ఆర్ జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. దువ్వూరు మండలం చింతగుంటలో కారు బోల్తాపడి ఇద్దరు చనిపోయారు. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితులు అంతా కర్నూలు నుంచి తిరుమల వెళ్తున్నట్లు తెలిసింది. తిరుమల వెళ్తున్న సమయంలో వీరు ప్రయాణిస్తున్న కారు దువ్వూరు మండలం చింతగుంట వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఐదుగురికి గాయాలు కాగా.. స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీంచారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై బాధితుల బంధువులకు సమాచారం అందజేశారు. అయితే ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జనసేన ఎమ్మెల్యే పెద్దమనసు.. నిలబడిన పసి ప్రాణం

జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. పుట్టుకతోనే గుండెకు రంధ్రంతో జన్మించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ చిన్నారికి ఆపన్న హస్తం అందించారు. వివరాల్లోకి వెళ్తే పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని నిడమర్రు మండలం, పెద్ద నింద్రకొలను గ్రామానికి చెందిన బొంగా సురేష్, జోష్న దంపతులకు ఇటీవలే ఓ బిడ్డ జన్మించింది. అయితే ఆ సంతోషం వారికి ఎంతోసేపు నిలవలేదు. శిశువు అనారోగ్యానికి గురైంది. పరీక్షలు జరిపిన డాక్టర్లు శిశువు గుండెకు రంధ్రం ఉందని గుర్తించారు. వెంటనే ఆపరేషన్ చేయాలని.. లేకుంటే ప్రాణాలకు ప్రమాదమని తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో ఆ తల్లిదండ్రులు విలవిల్లాడిపోయారు. ఏం చేయాలో తోచని పరిస్థితి. పేగు బంధాన్ని కాపాడుకోవాలని తీవ్రంగా ప్రయత్నించారు. కానీ వారి ఆర్థిక స్థోమత సరిపోలేదు. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌ను ఆశ్రయించారు. సురేష్ దంపతుల కష్టం విన్న శ్రీనివాస్ వెంటనే స్పందించారు. ఆ పసికందును కాపాడుతానని అండగా నిలిచారు. వెంటనే తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) ఆస్పత్రిని సంప్రదించారు. వారికి ఈ విషయం వివరించి.. శిశువు కావాల్సిన ఆపరేషన్ చేయించారు. సుమారు ఏడు నుంచి 10 లక్షల వరకూ ఖర్చయ్యే ఆపరేషన్‌ను ఎమ్మెల్యే.. స్విమ్స్ వైద్యులతో మాట్లాడి ఉచితంగా చేయించారు. దీంతో ఆ పసికందు ప్రాణం నిలబడింది. దీంతో సురేష్ దంపతులు.. జనసేన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. సత్వరమే స్పందించి చిన్నారి ప్రాణం కాపాడినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే బొలిశెట్టి శ్రీనివాస్ ఇటీవల కూడా ఇలాగే ఓ చిన్నారికి అండగా నిలిచారు. ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఓ అనాథ బాలికకు.. ఎమ్మెల్యేగా తాను అందుకున్న తన తొలి జీతం విరాళంగా అందించారు. తాడేపల్లిగూడెంలో ఇటీవల జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడులో దంపతులు ఇద్దరూ చనిపోయారు. వారి కుమార్తె ఒంటరిగా మిగిలిపోయింది. కన్నవాళ్లు దూరం కావటంతో ఆ పాప బాగోగులు చూసేవారు కరవయ్యారు. దీనికి తోడు ఇదే ప్రమాదంలో ఆ బాలిక కూడా గాయపడింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ చలించిపోయారు. ఆ బాలికకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. అలాగే బాలిక బాగోగుల కోసం ఎమ్మెల్యేగా తనకు వచ్చిన జీతం మొత్తాన్ని బాలిక కుటుంబసభ్యులకు అందజేశారు. దీంతో బొలిశెట్టి చేసిన పనిపై ప్రశంసలు వ్యక్తమయ్యాయి.

# బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులులి

- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం.. కామేపల్లి మండలంవ్యాప్తంగా ఇదేతంతు
- వేకువజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు
- దందా కొనసాగుతున్నా పట్టని ఎక్సైజ్ అధికారులు
- నెలవారీగా అమ్యామ్యాలతో పట్టించుకోని వైనం..?లి
- షాపుల వారీగా రైడింగ్ టీమ్స్ ఏర్పాటు
- బెల్ట్‌షాపులు మూసివేయించాలని గ్రామాల్లోమహిళల నిరసన




కామేపల్లి జన సముద్రంఆగస్ట 26 : మండలంలోనిగ్రామాల్లో బెల్ట్‌షాపులు బార్లను తలపిస్తున్నాయి. మేం అధికారంలోకి వస్తే బెల్ట్‌షాపులు లేకుండా చేస్తాం.. నాణ్యమైన మద్యం విక్రయాలు జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చింది. తీరా అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ సర్కారు ఒట్టు తీసి గట్టున పెట్టింది. మద్యం విక్రయాలు మరింత పెంచేందుకు. మండలకేంద్రాల్లో ఉన్న మద్యం షాపుల్లో ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరుగుతుండగా, బెల్ట్‌షాపుల నిర్వాహకులు మాత్రం గ్రామాల్లో అధిక ధరలకు విక్రయించి మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. పండుగ నుంచి చావు వరకు గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగినా మద్యం సేవిస్తుండడంతో వారిని అసరగా చేసుకుని బెల్ట్‌షాపుల నిర్వాహకులు క్వార్టర్‌కు రూ.30, ఆఫ్ బాటిల్‌కు రూ.40, ఫుల్ బాటిల్‌కు రూ.80 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. బార్లలో పోసినట్లు బెల్ట్‌షాపుల్లో సైతం లూజ్ మద్యం విక్రయిస్తున్నారు. కొత్తగా డిస్టలరీలకు అనుమతి ఇస్తూ తన అసలైన స్వరూపాన్ని బయటపెట్టింది. కామేపల్లి మండలలోని అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పంచాయతీ ఎన్నికలు ఉండడంతో మద్యం విక్రయాలు పెరగడంతోపాటు గ్రామాల్లో బెల్ట్‌షాపులు సంఖ్య భారీగా పెరిగింది. ఒక్కో గ్రామాల్లో 20 నుంచి 50 బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయి. మండల వ్యాప్తంగా కొనసాగుతున్న బెల్ట్‌షాపుల నుంచి నెలవారీగా వాటిని నియంత్రించాల్సిన సంబంధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తుతో తూగుతూ పట్టించుకోవడం లేదని గ్రామాల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. పైగా గ్రామాల్లోని బెల్ట్‌షాపులన్నీ వైన్‌షాపుల నిర్వాహకులు, ఎక్సైజ్‌శాఖ అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయని అన్ని గ్రామాల్లో మహిళలు మరియు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్ట్‌షాపులను తొలిగించాలని ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు కానీ పట్టించుకోని ఎక్సైజ్ శాఖ. మండల కేంద్రాల్లో ప్రభుత్వ అనుమతితో కొనసాగుతున్న మద్యం షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతున్నాయి. గాంధీ జయంతి, జెండా పండుగ, ఎన్నికలు, ఎన్నికల ఫలితాల రోజున మూసి ఉంటాయి." కానీ బెల్ట్‌షాపులు మాత్రం ఏ రోజూ అనే తేడా లేకుండా 24 గంటలూ కొనసాగుతున్నాయి. గ్రామాల్లో వేకువజామునే నిద్రలేచే అలవాటు ఉన్న వ్యక్తులు నేరుగా బెల్ట్‌షాపుకెళ్లి 90ఎంఎల్ వేసుకుని తన రోజువారీ పనులు ప్రారంభిస్తారు. వ్యవసాయ బావుల వద్దకు, పనులకు వెళ్లే సమయంలో నైంటీ, వచ్చేటప్పుడు మరో నైంటీ, రాత్రి పూట ఓ క్వాటర్ అర్ధరాత్రి వరకు తాగుతున్నారు. బెల్ట్‌షాపులు నిర్వాహకులు ఎలాంటి సమయపాలన లేకుండా మందుబాబులకు మద్యం విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారు.

**మండల పరిధిలోనే కొనుగోలు చేయాలి**

అసలు బెల్ట్‌షాపులకు ఎలాంటి అనుమతి లేదు..ఇల్లీగల్‌గా కొనసాగుతున్న దందాపై మండల కేంద్రం, పట్టణాల్లో ఉన్న వైన్స్ వ్యాపారులు నిబంధనలు విధిస్తున్నారు. జిల్లాలోని ఒక మండల పరిధిలోకి వచ్చే గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్‌షాపులు అదే మండలంలో ఉన్న వైన్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి గ్రామాల్లో విక్రయించుకోవాలి. దీనికి భిన్నంగా ఎవరైనా బెల్ట్‌షాపు నిర్వాహకుడు మరో మండలంలో మద్యం కొనుగోలు చేసి విక్రయిస్తే ఇక్కడి వైన్స్‌షాపుల నిర్వాహకులు వారిని ఎక్సైజ్ పోలీసులకు పట్టించి కేసులు నమోదు చేయిస్తున్నారు. రోజువారీగా బెల్ట్‌షాపులు కొనసాగుతున్న తీరు, వారు ఎక్కడి మందు తీసుకొచ్చి విక్రయాలు జరుపుతున్నారో తెలుసుకునేందుకు వైన్‌షాపుల వారీగా రైడింగ్ టీం ఏర్పాటు చేసి వ్యాపారం కొనసాగిస్తున్నారు. గ్రామాల్లోని బెల్ట్‌షాపులన్నీ వైన్‌షాపుల నిర్వాహకులు, ఎక్సైజ్‌శాఖ అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతాయి. గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం.. కామేపల్లి మండలంవ్యాప్తంగా ఇదేతంతు వేకువజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు దందా కొనసాగుతున్నా పట్టని ఎక్సైజ్ అధికారులు నెలవారీగా అమ్యామ్యాలతో పట్టించుకోని వైనం..? షాపుల వారీగా రైడింగ్ టీమ్స్ ఏర్పాటు బెల్ట్‌షాపులు మూసివేయించాలని గ్రామాల లోని మహిళల నిరసన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.గ్రామాల్లో అడ్డగోలుగా షాపులు ఏర్పాటు చేసి యథేచ్ఛగా మద్యం విక్రయిస్తున్నారని, ఎప్పుడుపడితే అప్పుడు తాగొచ్చి ఇంట్లో గొడవలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామాల్లో ఓ వ్యక్తి తాగొచ్చి గొడవపడి భార్యపై కత్తితో దాడి చేశాడు. మరోవ్యక్తి మందు ఎక్కువై చచ్చిపోతానంటూ పురుగుల మందు తాగాడని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా జిల్లా ఉన్నతాధికారులు మరియు మండల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు మరియు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అదిలాబాద్ ఎమ్మెల్యేకు వినతి

- ఖానాపూర్ నియోజకవర్గం



( జన సముద్రం న్యూస్) ఆగస్టు 26 అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి వినతి సమర్పించిన సామాజిక నాయకులు అదిలాబాద్ ఎమ్మెల్యే పని మీదుగా వెళుతుండగా జన్నారం మార్గమధ్యంలో వేచి ఉన్న సామాజిక నాయకులు వినతి పత్రాన్ని అందించారు ఆ వినతిలో కవ్వాల్ టైగర్ జోన్ లో భారీ వాహనాలు వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సామాజిక నాయకులు పాల్గొన్నారు



భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి జరుపుకోవడం జరిగింది.బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు కొడంగల్ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ అను నేను శ్రీకృష్ణ జన్మాష్టమి చాలా భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి జరుపుకోవడం జరిగింది.అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ దేవుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాను సర్వేజనా సుఖినోభవంతు ధర్మో రక్షతి రక్షితః హరే రామ హరే రామ రామ రామ హరే హరే.హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే.

# ఆక్వా సాగుపై మత్స్యకార రైతులకు శిక్షణ - ఎంపెడ, నాస్క సంస్థలు.



జనసముద్రం న్యూస్. బొబ్బిలి మండలం. తేదీ : 26 ఆగస్టు 2024. బొబ్బిలి మండలం కాజీపేట గ్రామ మత్స్యకారుల సొసైటీ గ్రామపంచాయతీ సర్పంచ్ జి.ఈశ్వరరావు, జి.ప్రతిభ వి.ఎఫ్.ఎ. మరియు సొసైటీ ప్రెసిడెంట్ ఎస్. సింహాచలం మరియు ఎంపెడ,నాస్కాసంస్థల విశాఖపట్నం ఫీల్డ్ మేనేజర్ రాము ఆధ్వర్యంలో ఆక్వాకల్చర్ మెరుగైన యాజమాన్య పద్ధతులు మరియు విభిన్న జాతుల పెంపకంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ మేనేజర్ రాము మాట్లాడుతూ ఈ యొక్క శిక్షణ కార్యక్రమానికి సొసైటీలో ఉన్న సభ్యులందరూ కూడా చేపలు, రొయ్యలు పెంపకంపై అవగాహన ఏర్పరచుకొని మంచి దిగుబడిని పొందాలని కోరారు.ఇటువంటి కార్యక్రమాలు మా ఎంపెడ,నాస్క సంస్థల ద్వారా నిర్వహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి మత్స్యకారులకు రావలసినటువంటి రాయితీ పథకాల గురించి తెలియజేస్తామని తెలిపారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ జి. ఈశ్వరరావు,జి.ప్రతిభ. సొసైటీ ప్రెసిడెంట్ ఎస్. సింహాచలం. ఎంపెడ,నాస్క సంస్థల ప్రతినిధులు, మత్స్యకార రైతులు పాల్గొన్నారు

# ఆనంద ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమం



జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి స్థానిక దొనకొండ మండలంలోని అడ్డ రోడ్డు లో గల ఆనంద ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభోగంగా జరిగాయి ఆనంద ఆశ్రమం వీరప్పయ్య గోశాలలో వేంచేసి ఉన్న శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు చేసి పూలతో అలంకరించి శ్రీకృష్ణ నిత్య పూజలు శ్రీకృష్ణ అష్టోత్తర శ్రీ కృష్ణాష్టకం ఇతర స్తోత్రాలు బాలకృష్ణ స్తోత్రం సహస్ర నామ పూజలు గోపూజ నిర్వహించారు మహా నైవేద్యం నారికేళ ఫలాలు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అల్పాహారం వితరణ చేశారు

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- బి ఎస్ ఎఫ్ ఐ కోదాదనియోజకవర్గం అధ్యక్షులు కత్తి నాగబాబు



జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి ఆగస్టు 26 తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కత్తి నాగబాబు బి ఎస్ ఎఫ్ ఐ కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు మునగాల మండల కేంద్రంలో అయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న మెస్ చార్జీలను 15 వందల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియాబర్స్మెంట్, స్కాలర్షిప్పు లను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ ను నియమించాలని, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వ కాలేజీలలో సీట్ల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ హాస్టల్స్ గురుకు లాలు ఖాళీగా ఉన్న వార్డెన్స్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా మండల స్థాయిలో ఇంట ర్వ్యూ నిర్వహించి ఐదు లక్షల మంది లబ్దిదారులను ఎంపిక చేశారని కానీ ఏ ఒక్కరికి కూడా రుణమిచ్చిన పాపాన పోలేదని, అందువల్ల ఈ ప్రభుత్వమైనా నిరుద్యోగ యువతకు భృతి చెల్లిస్తూ అర్హత కలిగిన వారికి బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సౌకర్యం కల్పించాలన్నారు.

# గొప్ప మానవతావాదిలి. జన సముద్రం జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 26 ఆగస్ట్. ఘనంగా మదర్ థెరిస్సా 114వ జయంతి



- మానవతావాది మదర్ థెరిస్సా
- విశ్వమాత మదర్ థెరిస్సా
- అన్నార్తులకు అమ్మ మదర్ థెరిస్సా
- దయమయురాలు మదర్ థెరిస్సా
- అనాధలకు కడుపు నింపిన అమ్మ
- రోగులను ఆదరించిన దీనుల మాత మదర్ థెరిస్సా



సోమవారము(26.8.2024)రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మానవతా మూర్తి మదర్ థెరిస్సా 114వ జయంతిని ప్రముఖ వ్యాపారి గొప్ప సామాజికవేత్త దాయం M శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మాట్లాడుతూ నిస్సహాయులకు నిరుపేదలకు ప్రేమ అమృతాన్ని పంచిన దైవదూత మానవతామూర్తి దయామయురాలు, పేద ప్రజలకు ఆత్మబంధువు ప్రజా సేవలో గొప్పదనాన్ని చాటిన మాతృమూర్తి మదర్ తెరిసా. మంచి మనసు మానవత్వం సేవ గొప్పతనాన్ని అందులో మాధుర్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన విశ్వమాత .అనాధలకు అభాగ్యులకు అనాధాశ్రమాలు ధర్మశాలలు రోగులకు ఆసుపత్రులను పేదలకు విద్యాలయాల నిర్మించిన సన్యాసిని మదర్ తెరిసా. మదర్ థెరిస్సా మన పాలిట దేవతామూర్తి తరతరాలకు ప్రేమను నింపి నా ,ప్రేమ మూర్తి యుగానికి స్ఫూర్తి ప్రదాత విశ్వమాత గా ఎదిగిన నోబెల్ బహుమతి పొంది రామన్ మెగసెసే అవార్డు ను పొంది పద్మశ్రీ గా వికసించి భారతరత్న గా వెలిగిన మహెూన్నత మానవతామూర్తి మదర్ థెరిస్సా అని అన్నారు. నిస్సహాయులకు నిర్భాగ్యులు లకు పేదలకు అనాధలకు ప్రేమ అమృతాన్ని పంచిన దైవదూత మానవీయ మానవ త మూర్తి సెయింట్ మదర్ థెరిస్సా మానవత్వానికి మరో రూపం మనిషి తత్వానికి నిలువెత్తు నిదర్శనం విశ్వమాత మదర్ థెరిస్సా మాతృమూర్తికి నిలువెత్తు నిదర్శనం తన జీవితం ప్రజాసేవకే అంకితం చేసిన అమ్మ ప్రపంచంలోని మనుషులకు అందరికీ స్ఫూర్తి ప్రదాత మదర్ థెరిస్సా మని ఆయన అన్నారు సమతా మమతల మానవతావాది అనాధలకు కడుపు నింపిన అమ్మ పుట్టిన ప్రతి మనిషికి మాతృమూర్తి ఒకరే ఉంటారు ప్రపంచంలోని అందరికీ మాతృమూర్తి గా ప్రసిద్ధిచెందిన ఘనత మదర్ తెరిసా కు దక్కుతుంది అందుకే మదర్ తెరిసా అనాధలకు కడుపు నింపిన అమ్మ అవమానాలు అధిక మించిన మించినది అనాధ ఆశ్రమాలు కట్టించింది కుష్టి ఎయిడ్స్ రోగులను ఆదరించి వారికి సేవలు చేసిన మాతృమూర్తి మదర్ థెరిస్సా మంచి పనికి మించిన పూజ లేదు మానవత్వానికి మించిన సంపద లేదు మనిషికి మరణం ఉంటుంది కానీ మంచితనానికి మరణం ఉండదు ప్రతి వాళ్ళు గొప్ప సేవలు చేయలేకపోవచ్చు కానీ చేసిన చిన్న సేవ గొప్పగా ఉండాలి మన్నించే స్వభావాన్ని కలిగి యుండాలి మంచిని చేయండి మంచిని చేసేందుకు ప్రయత్నించండి నిశ్చయంతో పనులు చేయండి మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా మీ చేతిలో ఉన్న భవిష్యత్తు శ్రమించు ఎదుటి వారిని చూసి ప్రేమపూర్వకంగా నవ గలిగితే అదే వారికిచ్చే మనిషిని మనిషిగా గౌరవించు ఎదుటి వారికి సహాయం చేసే లక్షణాలను అలవర్చుకున్న అప్పుడే మదర్ తెరిసా నిజమైన ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతాం కాబట్టి ప్రతి వ్యక్తి మదర్ తెరిసా మనస్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని యువ సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ కోరారు.

# గంగారం కేజిబివీలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఆగస్టు 26 గంగారం మండల కేంద్రం లో గల కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను హిందూ సంప్రదాయం ప్రకారం ప్రతి ఏడాది శ్రావణ మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకుంటారు. ఈ వేడుకలను గంగారం కస్తూరిబా గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు నిర్వహించారు ఈ సందర్భంగా కన్నయ్యా లీలలు ఉపాధ్యాయులు విద్యార్థులు పగలంతా ఉపవాసం ఉండి. సాయం కాలం శ్రీకృష్ణుని పూజించారు శ్రావణ మాసంలో లభించే పళ్ళు. శొంటి బెల్లం కలిపిన వెన్న పెరుగు మీగడ స్వామికి నైవేద్యం పెట్టినారు. ఊయలలు కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ భక్తి పాటలు కీర్తనలు పాడారు. పాఠశాలలో ఉట్టి కట్టి ఉపాధ్యాయులు విద్యార్థులు పోటీ పడి పాల్గొన్నారు ఉట్టి కొట్టిన విద్యార్థులకు పాఠశాల ఇంఛార్జి ఏస్ఓ పద్మ 516. ల బహుమతి డైరీ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏస్వో. సుజాత యమున సుమ కవిత సంధ్యారాణి దేవి మౌనిక రజిత ఇంక తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎస్సై కి సన్మానం.

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు స్థానిక ఎస్సై రాజ వర్ధన్ మంచి సేవలు అందిస్తున్నారని, మంచిర్యాల జిల్లా మహిళా ఐద్వా అధ్యక్షురాలు పోతు విజయశంకర్ కొనియాడారు. స్థానిక ఎస్సై రాజా వర్ధన్ ఇటీవల స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్నారు. దీంతో మంచిర్యాల జిల్లా ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎస్సై రాజ వర్ధన్ ను ఆమె శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. మహిళల భద్రత కోసం పగడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.




# రేపు లేడీస్ టిమ్మర్ ఉద్యోగాలు




రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్, ఆగస్టు 26. ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లె నుండి2:5 కి.మీ... పెద్దఓరం పాడు, అప్పారావు సర్కిల్,కాశీనగరం ,జీవనజ్యోతి ఆనంద నిలయం స్త్రీలకు కుట్టు మిషన్ పరిజ్ఞానం ఉన్నవారికి, టైలరింగ్ నందు మంచి పట్టు ఉన్నవారికి, విద్యా అర్హతతో పని లేకుండా, కేవలం కొలతల పైన అవగాహన, కటింగ్ పైన అవగాహన, ఉన్న స్త్రీలకు టైలరింగ్ పైన ఎలాంటి ట్రైనింగ్ లేకపోయినా ఎలాంటి రూపాయి ఖర్చు లేకుండా లేడీస్ టిమ్మర్ ఉద్యోగాలను, మహిళా టైలర్ ఉద్యోగాలను, లేడీ ట్రిమ్మర్ల ఉద్యోగ అవకాశాలను రేపు అనగా28-08-2024 ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రత్యేకమైన ప్రాక్టికల్ టైలరింగ్ స్టిచ్చింగ్ నాణ్యతగా చేయగలిగిన వారికి శాశ్వత ఉద్యోగ అవకాశం కలదు , ఇంటర్వ్యూకు హాజరైన వారి పనితనాన్ని బట్టి జీతం నెలకు 6000 నుండి 28000 వేల వరకు ఉంటుందని స్టిచ్చింగ్ పనితనాన్ని బట్టి మెరుగైన జీతం ఉంటుందని ఒకసారి నియమించిన శాశ్వత టిమ్మర్ ఉద్యోగాలు కలవని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం మరియు మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ రెడ్డి, ఉమెన్స్ డ్రైవ్ ఏపీ ఫౌండేషన్ చైర్మన్ రషీద, జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి, ఉమెన్స్ డ్రైవ్ ఏ. పి. ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్లో మహిళలు అభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో ఉమెన్స్ డ్రైవ్ఏ. పి.ఆర్గనైజేషన్ తో అనుబంధం ద్వారా మహిళా శక్తి ఆర్గనైజేషన్ అనుబంధం ద్వారా మహిళా టైలర్ ల నియామకం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు, క్రింది ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించి హాజరు కాగలరని తెలిపారు ముఖ్య గమనిక ఇంటర్వ్యూలో పాల్గొనువారు లేదా హాజరకు వారు టిమ్మర్ కటింగ్ సంబంధించిన కత్తెర, కొలతలకు ఉపయోగపడు, మెజర్మెంట్స్ టేపు వారి వెంట తెచ్చుకోగలరని తెలిపారు.

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు**
**9014184279,9703105755**
**9030068619,9390679087**

# బదిలీల హైరానా

ఒంగోలు, ఆగస్టు 26  కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల తర్వాత ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈనెల 31లోపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. ఐదేళ్లు ఒకేచోట సర్వీసు పూర్తిచేసిన వారికి బదిలీ తప్పనిసరి చేసింది. అభ్యర్థన విధానంలో స్థానచలనానికి అవకాశం ఇచ్చింది. మండల స్థాయిలో కీలకమైన రెవెన్యూలోని డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐ, అలాగే ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్‌లో ఏఈలతోపాటు గ్రామస్థాయిలోని వీఆర్వో, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది బదిలీలపై వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, అధికారపార్టీ ముఖ్య నేతలు దృష్టిసారించారు. అలాంటి వారు జిల్లాలో వందల సంఖ్యలోనే ఉన్నారు. దీంతో అధికారులు, ఉద్యోగులు వారికి నచ్చినచోట పోస్టింగ్ కోసం పైరవీలు చేసుకుంటున్నారు. 15 కీలక శాఖల్లో బదిలీలు  రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పాలనను గాడిలో పెట్టడంపై దృష్టిసారించింది. తొలుత కీలకమైన ఐఏఎస్, ఐపీఎస్ తర్వాత డీఎస్పీల బదిలీలు చేపట్టింది. ప్రస్తుతం మండల, గ్రామ, పట్టణ స్థాయిలోని వివిధ శాఖల ఉద్యోగుల బదిలీలపై దృష్టి సారించింది. ఇప్పటికే తహసీల్దార్లు, సీఐ, ఎస్‌ఐల నియామకాలు దాదాపు ఒక కొలిక్కి వచ్చాయి. తాజాగా 15 కీలక శాఖల్లో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామ, వార్డు సచివాలయాలు, రిజిస్ట్రేషన్, దేవదాయ, పరిశ్రమలు, పౌరసరఫరాల వంటి శాఖలతోపాటు అన్ని ఇంజనీరింగ్ శాఖల ఉద్యోగులు బదిలీలు కానున్నారు. ఈనెల 19 నుంచి 31 లోపు ప్రక్రియ పూర్తికి ఆదేశాలు ఇచ్చింది. ఒకే పట్టణం లేదా గ్రామంలో ఐదేళ్లు పనిచేసిన వారు విధిగా బదిలీ కావాల్సి ఉంది. మిగిలిన వారు జీరో సర్వీసుతోనూ కావాలనుకొంటే బదిలీ కోరుకోవచ్చు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఇంచుమించు ఆయాశాఖల్లో అందరూ బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొందరు ముందస్తుగానే లేఖలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రస్తుతం జిల్లాలో ఏప్రాంతంలో పనిచేస్తున్న వారు అక్కడే లేదా పొరుగు నియోజకవ ర్గాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. అందు కోసం అధికారపార్టీ నేతలపై ఒత్తిళ్లు తెస్తున్నారు. బదిలీలలో అధికారపార్టీ ఎమ్మెల్యేల సిఫార్సులకు ప్రాధాన్యం ఉంటుందన్నది బహిరంగ సత్యం. దీంతో వారిని ప్రసన్నం చేసుకొని సిఫార్సు లేఖలు పొందేందుకు పోటీపడుతున్నారు. ఆది, సోమవారాలు సెలవు కావడంతో జిల్లావ్యాప్తంగా సిఫార్సుల లేఖల కోసం వచ్చిన ఉద్యోగులతో జిల్లాలోని అధికార పార్టీ ప్రజాప్రతినిధుల గృహాలు, కార్యాలయాల వద్ద రద్దీ నెలకొంది. బదిలీలు ఉంటాయని గ్రహించి నెలక్రితమే కొందరు ఉద్యోగులు కీలక నేతల వద్ద హామీలు, తదనుగుణంగా లేఖలు కూడా తీసుకొన్నారు. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ పూర్తికి గడువు సమీపిస్తుండటంతో అధికారపార్టీ ప్రజాప్రతినిధులపై ఒత్తిడి మరింత పెరిగింది. తమకు అనుకూలంగా వ్యవహరించే ఉద్యోగుల పోస్టింగుల కోసం కూటమి పార్టీలకు చెందిన మండల, గ్రామస్థాయి నేతలు కూడా వారి అధినాయకులపై ఒత్తిళ్లు పెంచారు.

# మహారాష్ట్రలో కూలిన ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం

మాల్వన్‌లోని రాజ్‌కోట్ కోట  వద్ద ఏర్పాటు చేసిన మరాఠా రాజు ఛత్రపతి శివాజీ  35 అడుగుల విగ్రహం సోమవారం (2024, ఆగస్ట్ 26) కూలిపోయింది. నావికా దినోత్సవాలను  పురస్కరించుకుని సింధుదుర్గ్ జిల్లాలోని మాల్వన్‌లో ప్రధాని నరేంద్రమోదీ  గత ఏడాది డిసెంబర్ 4వ తేదీన ఆవిష్కరించారు. ఏడాదిలోపే విగ్రహం కూలిపోవడంపై ప్రతిపక్షాలు, ప్రజలు, నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'సింధుదుర్గ్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఈ రోజు కూలిపోయింది. మోదీజీ దీనిని గతేడాది డిసెంబర్‌లో ఆవిష్కరించారు. ఈ విగ్రహం పని చేసిన కాంట్రాక్టర్ ఎవరు? థాణెకు చెందిన ఒక కాంట్రాక్టర్‌కు ఈ పనిని అప్పగించిన విషయం వాస్తమేనా? ఈ కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్య తీసుకోనున్నారు? 'ఖోకే (బాక్సుల) సర్కారుకు కాంట్రాక్టర్ ఎన్ని బాక్సులు ఇచ్చాడు?' అని శివసేన (యూబీటీ) రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది  ఎక్స్‌లో ప్రశ్నించారు. ఈ విషయంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కాంగ్రెస్ పార్టీ కేరళ సామాజిక మాధ్యం టార్గెట్ చేసింది. ప్రధాని మోదీ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించినప్పుడు ఆ కార్యక్రమంలో రాజ్‌నాథ్ కూడా పాల్గొన్నారు. 'ఇది ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వానికి అవమానమని మహారాష్ట్ర మహిళా కాంగ్రెస్ విమర్శించింది. 'సింధ్‌దుర్గ్‌లోని రాజ్‌కోట్ కోట వద్ద కొద్ది నెలల క్రితం ప్రధాని మోదీ హడావుడిగా ఆవిష్కరించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహం అకస్మాత్తుగా కూలిపోయింది. విగ్రహం అనేక ముక్కలైంది. నాణ్యతలేని మెటీరియల్ వాడటం వల్లే విగ్రహం కూలిపోయిందని మహాయుతి  ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి' అని సీనియర్ జర్నలిస్టు సుధీర్ సూర్యవంశి పేర్కొన్నారు. గత రెండు మూడు రోజులుగా సింధ్‌దుర్గ్ ప్రాంతంలో బలమైన గాలులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. అయితే.. వాతావరణ ప్రతికూలతలను తట్టుకుని నిలిచేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. నాణ్యతలేని మెటీరియల్ వల్లే విగ్రహం కూలిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# సాగు పాఠాలు నేర్చుకుంటూ..

రైతులు ఎదుర్కొనే వాతావరణ పరిస్థితులు, వ్యవసాయంలో ఒడిదుడుకులు, పంటలను నష్టపరిచే చీడ పీడల సమస్యలను నిశితంగా గమనిస్తు న్నారు. ఈ సమస్యలను శాస్త్రవేత్తలతో చర్చించి సమస్యల పరిష్కా రానికి తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. వంగడం రకం పేరు, మొక్క విత్తనం నాటిన సమయం వాటి జీవిత కాలం, ఆశించిన తెగుళ్లు, ఎరువుల వాడకం, దిగుబడి సాగు విధానం, నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై ఆయా గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. బీఎస్సీ విద్యార్థులకు ఎంతో ఉపయోగం క్షేత్రస్థాయి పర్యటన విధానం వ్యవసాయ విద్యా ర్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. తరగతి గదిలో అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలు వినడంతో పాటు ఆయా గ్రామాల్లో నాలుగు నెలల పాటు పర్యటించి పంటల సాగు పరిశీలించడం, సాంకేతిక విషయాలను రైతులకు వివరించడం మంచి పరిణామం. డాక్టర్ బి. అనిల్‌కుమార్, ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త యాదాద్రి భువనగిరి జిల్లా. అధిక మార్కులు సాధించే వీలు ఉంది బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యలో భాగంగా క్షేత్రస్థాయిలో పంటలు సాగు వివరాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. సాగు చేసిన పంటలు విత్తన నాటిన నుంచి కోసే వరకు దుక్కులు, విత్తనాలు నాటడం, పంటల యాజమాన్య పద్ధతి, దిగుబడి విధానాలు నేర్చుకున్న అంశాలు ఎంతో ఉపయోగపడతాయి. పరీక్షల్లోనూ అధిక మార్కులు సాధించే అవకాశం ఉంటుంది.

# కుదరని ఏకాభిప్రాయం

రాష్ట్రంలో అధికారులు, ఉద్యోగుల బదిలీల ప్రక్రి య వేగవంతమైన విషయం విదితమే. కిందిస్థాయిలో ముఖ్యమైన అధికారుల బదిలీలు జరిగి వివిధ శాఖల ఉద్యోగుల మార్పు వ్యవహారం ప్రస్తుతం నడుస్తోంది. కిందిస్థాయిలో పోలీసు, రెవెన్యూ ముఖ్య అధికారుల నియామకంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక పంథాను అనుసరిస్తోంది. పోలీసు శాఖలో డీఎస్పీల నియామకాన్ని పైనుంచే నిర్వహించారు. సీఐల నియామకంలో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు సూచించిన వారిపై కూడా ప్రత్యేక పరిశీలన చేసి సరైన వారు కాకపోతే వేరేవారిని నియమించారు. ఆర్డీవోలు, డీఎస్పీల విషయంలో ఎమ్మెల్యేలు చెప్పినవి విన్నారే తప్ప అధిష్ఠానం అను కున్న వారికే పోస్టింగ్‌లు ఇచ్చారు. ఇక కలెక్టర్, ఎస్పీలను అయితే అధిష్ఠానమే ఎంపిక చేసింది. కొన్ని గంటల ముందు ఆ విషయాన్ని జిల్లాకు చెందిన మంత్రికి మాత్రమే సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు సమావేశమై నియోజకవర్గ స్థాయిలో ఎవరికి వారు పర్యవే క్షించుకోవాలని, జిల్లాస్థాయి అధికారుల బదిలీలపై ఉ మ్మడిగా మాట్లా డుకొని ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు.

### నాలుగైదు శాఖలపై సమస్య

జిల్లాస్థాయిలోని ఆయా శాఖల అధికారుల నియామ కానికి సంబంధించి వచ్చేసరికి టీడీపీ నేతలు పూర్తిస్థా యిలో ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. ప్రధానంగా జడ్పీ సీఈవో, డీపీవో, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ, మైనింగ్ డీడీ, ఏడీ, డ్వామా పీడీ తదితర అధికారుల నియామకం విషయంలో నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలిసింది. తొలుత జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జుల సంతకాలతో కొన్ని పోస్టులకు సిఫార్సు లేఖలను తయారు చేశారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న ఒక ఎమ్మెల్యే సదరు సిఫార్సు లేఖలపై సంతకం పెట్టి మిగిలిన వారి వద్దకు పంపగా వారు వాటిపై సంతకాలు చేశారు. అయితే అందులో మంత్రి స్వామి సంతకం లేకపోవడం గమనార్హం. అయితే ఆరంభంలో ఒకట్రెండు శాఖల అధికారుల విషయంలో సీనియర్ నాయకుడు ఫోన్ చేయడంతో మంత్రి స్వామి ప్రత్యేకంగా సిఫార్సు లేఖలు ఇచ్చారు. అయితే చివరకు వచ్చేసరికి డోలా సిఫార్సు లేకుండానే ఆయా శాఖల అధికారులను నియమించాలని ఆయా మంత్రులకు లేఖలు పంపారు. మంత్రి సంతకం లేకపోవడంతో కొన్ని శాఖల వారు ఆ సిఫార్సులను పక్కనపెట్టారు. తదనంతరం మంత్రి వైపు నుంచి సీఈవో, డీపీవో, మైనింగ్ శాఖ అధికారుల నియామకానికి సంబంధించి వేరే అధికారుల పేర్లు సూచిస్తూ లేఖలు వెళ్లాయి. ఉదాహరణకు డీపీవోగా పశ్చిమప్రాంతానికి చెందిన ఒక ఎమ్మెల్యే సిఫార్సుతో ఒక అధికారి పేరును తొలుత సూచించారు. అయితే మంత్రి స్వామి కొండపి నియోజకవర్గం నుంచి సింగయ్య అనే అధికారి పేరును ప్రతిపాదించారు. ఉన్నతాధికారులు తొలుత ఎమ్మెల్యే సూచించిన అధికారి పేరును తిరస్కరించినట్లు తెలిసింది. తాజాగా కలెక్టర్ జోక్యం చేసుకొని ముఖ్యమైన శాఖ అయినందున తమకు సమర్థవంతమైన అధికారి కావా లని డీపీవో విషయాన్ని వదిలేయాలని మంత్రితోపాటు కొందరు సీనియర్ నాయకులను కోరినట్లు తెలిసింది. అయితే సీనియర్ ఎమ్మెల్యే ఆ ప్రతిపాదన అంగీకరించక పోవడంతో సమస్య ఎదురైంది.

### జడ్పీ సీఈవో విషయంలోనూ అంతే

జడ్పీ సీఈవోగా మంత్రి సిఫార్సు లేకుండా ఒక పేరు ఎమ్మెల్యేలు సూచించగా మంత్రి ఉన్నతస్థాయిలో నాయ కుల సిఫార్సుతో మరోపేరు సూచించారు. దీంతో సమస్య ఉత్పన్నమైంది. డ్వామా పీడీ విషయంలో ఒక ఎమ్మెల్యే ఒకరిని సూచించగా అత్యధికులు ఆ అధికారిని తీవ్రంగా వ్యతిరేకించారు. మైనింగ్ అధికారుల విషయంలోనూ జిల్లా ఎమ్మెల్యేల నుంచి ఒకటి, రెండు పేర్లు అధిష్ఠానం కు చేరాయి. విద్యుత్ శాఖకు కట్టా వెంకటేశ్వర్లు అనే అధికారి నియామకానికి అందరూ సిఫార్సు చేశారు. అయితే ఆయనకు పదోన్నతి లేకుండా ఇన్‌చార్జి ఇవ్వాలా? వద్దా?అన్న విషయంలో సీఎం సూచన ప్రకారం నడుస్తానని మంత్రి రవికుమార్ చెప్పినట్లు తెలిసింది. ఈలోపు ఒకరిద్దరు నాయకులు ప్రస్తుత ఎస్‌ఈనే కొనసాగించాలని సూచించటంతో మిగిలిన వారు వారి నిర్ణయాన్ని వ్యతిరేకించినట్లు సమాచారం.

### ఆరా తీస్తున్న అధిష్ఠానం

జిల్లాస్థాయి అధికారుల బదిలీల విషయంలో నేతల మధ్య ఏకాభిప్రాయం ఎందుకు లభించలేదన్న విషయంపై టీడీపీ అధిష్ఠానంతో పాటు సీఎంవో అధికారులు ఆరా తీస్తున్నారు. జిల్లా నేతలు సూచించిన ప్రతి అధికారి పనితీరుపై పరిశీలన చేస్తున్నారు. కొన్ని శాఖల మంత్రులు అయితే మీరందరూ ఏకాభిప్రాయంతో ఒకపేరు సూచించాలని అప్పటిదాకా నియామకాలు చేపట్టబోమని తేల్చిచెప్పినట్లు తెలిసింది. గతంలో ఉమ్మడి జిల్లా నేతలంతా ఏకాభిప్రాయంతో నడిచారు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చిందనే విషయంపై ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేకంగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. తాజా పరిస్థితిని గమనించిన ఆ పార్టీలోని సీనియర్లు బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం ఉమ్మడి జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

# త్వరలో మరో 35 వేల ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్ నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 30 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నట్లు చెప్పారు. యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులై మెయిన్స్ కోసం సన్నద్ధమవుతున్న తెలంగాణ అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరిట రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు హైదరాబాద్లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్దిదారులకు రేవంత్రెడ్డి చెక్కులు అందజేశారు. ప్రిలిమ్స్ ఉత్తీర్ణత సాధించిన 135 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. మెయిన్స్లో ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. "చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తాం. అంతేకాకుండా యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం. 2028 ఒలింపిక్స్లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసింది. 10. 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు నూతన వైస్ చాన్సలర్లను నియమిస్తాం. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం. కొందరు ఉద్దేశపూర్వకంగా నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు. తద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు" అని రేవంత్రెడ్డి అన్నారు.

# విత్తు కొట్టడమే లైంగిక నేరస్థులకు అసలైన శిక్ష అవుతుందా?

మహిళల సంగతి పక్కనపెడితే.. స్కూళ్లకు వెళ్లే చిన్నారులు సైతం కామాంధుల చేతిలో ఛిద్రమైపోతున్నారు. రోజు రోజుకు దేశంలో మహిళల పట్ల ఘోరాలు పెరిగిపోతూనే ఉన్నాయి. దిశ , నిర్భయ  అంటూ పేర్లు పెట్టుకుంటూ పోతూనే ఉన్నం.. వారిని చిదిమేసిన కర్కోటకులు ఘటనాస్థలాల్లో లేదా మరో చోట పోలీసులకు ఎదురుతిరిగి ఎన్‌కౌంటర్ అయిపోతూనే ఉన్నారు. వారి చర్యలను సమర్థించేలా జనాలు వారికి జేజేలు పలుకుతూ పూల వర్షాలు కురిపిస్తూనే ఉన్నారు. కానీ.. ఈ దారుణకాండకు అంతూ పొంతూ లేకుండానే పోతున్నది. తెల్లారే మరో చోట.. మరో యువతి బలైపోతున్నది. ఘటన జరిగినప్పుడు వెల్లువెత్తే ఆగ్రహావేశాలు.. కొన్ని రోజులకు సద్దుమణిగిపోతున్నాయి. ఘోరం చోటు చేసుకోగానే గంభీర వచనాలు పలికే పాలకులూ కొన్నాళ్లకు యథాలాపంగా తమ 'విధి' నిర్వహణలో నిమగ్నమైపోతున్నారు. అదే సమయంలో టీవీ చానళ్లలో చర్చల్లో అసలు ఇలాంటి కర్కోటకులకు ఎలాంటి శిక్షలు విధిస్తే ఈ తరహా ఘోరాలు ఆగిపోతాయో కొందరు నాయకులు ఆవేశంగా వాదిస్తూ ఉంటారు. ఏకంగా ఎన్‌కౌంటర్ చేసి పారేస్తేనే దిక్కులేదు.. ఇంకే శిక్ష విధించినా ఏం లాభమని ప్రశ్నించేవారూ ఉన్నారు. మార్పు రావాల్సిందీ మార్పు తేవాల్సింది వ్యక్తుల్లో కాదని.. మొత్తంగా ఆరోగ్యకరమైన సమాజం ఉద్భవిస్తేనే మహిళలపైనే కాదు.. ఎవరిపైనైనా అఘాయిత్యాలు, అన్యాయాలు ఆగుతాయని వాదించే ప్రగతిశీల శక్తులూ  ఉన్నాయి. మహిళల పట్ల గౌరవం కలిగిన సమాజం ఏర్పడేలోపు.. ఇటువంటి ఘోరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాల్సిందేననడంలో  సందేహమే లేదు. ఈ విషయంలో ఇంటర్నెట్‌లో, సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తునే చర్చ నడుస్తున్నది. ఈ క్రమంలోనే లైంగిక నేరాలకు పాల్పడే వారిని నపుంసకులుగా  మార్చాలన్న ఒక బలమైన వాదన కూడా వినిపిస్తున్నది. బయటికి వెళ్లే ఆడబిడ్డలకు జాగ్రత్తలు చెప్పే తల్లిదండ్రులు.. తమ కొడుకులకు కూడా అవే జాగ్రత్తలు చెప్పాలని, బాలికలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్   గురించి చెప్పే వారు.. బాలురకు కూడా అదే బోధించాలని, బాలికలను గౌరవించే సంస్కృతిని అలవాటు చేయాలని పలువురు సూచిస్తున్నారు. కోల్‌కతా మెడికోపై లైంగిక దాడి, హత్య కేసులో నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్ సోదరి.. తాను చాలా కాలంగా తన కుటుంబంతో సంబంధాల్లో లేనని, కనుక సంజయ్ 'ఎలాంటి పరిస్థితుల మధ్య పెరిగాడో' తనకు తెలియదని చెప్పడం చూస్తే.. పెంపకం అనేది ఎంత ముఖ్యమో అర్థమవుతూనే ఉన్నది. సమాజం తనను తాను నియంత్రించుకోలేని   పక్షంలో మహిళల రక్షణకు బలమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని రేడియో జాకీ, నటి మాలిష్క అన్నారు. వాటితో పరిస్థితులు మారితే సరే.. లేదంటూ ఆ చట్టాలను అనుసరించి కఠిన శిక్షలు విధించాలని చెప్పారు. విత్తు కొట్టడం / నపుంసకులుగా మార్చడం అనే అంశంపై మాట్లాడుతూ.. భయానకమైన నేరాలకు  పాల్పడినవారికి ఇది చాలా స్వల్ప శిక్ష అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. 'నేను మానవత్వం, దయ కలిగి ఉండాలని భావిస్తాను. అదే సమయంలో నేరానికి తగిన శిక్ష తప్పకుండా ఉండాలి. ఒక మహిళ శరీరాన్ని, ఆత్మను విధ్వంసం చేసి నేరంతో పోల్చితే నపుంసకుడిగా మార్చడం అనేది చాలా తక్కువ శిక్ష' అని ఆమె అభిప్రాయపడ్డారు. నందిని మండల్ అనే 22 ఏళ్ల యువతి.. లైంగిక నేరాలకు పాల్పడినవారి నపుంసకుడిగా మార్చడానికి పూర్తి మద్దతు ప్రకటించారు. తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనే పరిస్థితి లేకపోవడంతోనే కర్కోటకులు ఎలాంటి భయం లేకుండా చెలరేగిపోతున్నారని ఆమె అన్నారు. అందుకు 'రేప్ కేసులలో నేరస్తులను నపుంసకులుగా మార్చాలి' అని ఆమె నొక్కి చెప్పారు. ఇటువంటి శిక్షలను చూస్తే మరొకరు ఇటువంటి ఘాతుకాలకు పాల్పడేందుకు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారని ఆమె అన్నారు. రితికా భౌమిక్ అనే ఎంబీఏ విద్యార్థిని కూడా విత్తు కొట్టడమే తగిన శిక్ష అని అభిప్రాయపడ్డారు. ఇటువంటి నేరస్తులకు మరణ శిక్ష అనేది సరిపోదని అన్నారు. బాధితుల పట్ల వ్యవహరించినట్టే నిందితుడి పట్ల కూడా వ్యవహరించాలని చెప్పారు. నేరస్థుడు ఒకేసారి చావడం కంటే.. భయంతో జీవితాంతం బతకాలని అన్నారు. నేరం చేయాలనుకునేవారు ఇటువంటి వారిని చూసి భయపడతారని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి నేరాలకు మూల కారణాలను అన్వేషించాలనేవారూ ఉన్నారు. నపుంసకుడిగా మార్చడం అనేది గట్టి చర్యే అయినప్పటికీ.. అది రోగానికి చికిత్సగా కాకుండా రోగ లక్షణానికి  మాత్రమే చికిత్స అవుతుందని కంటెంట్ క్రియేటర్, సామాజిక కార్యకర్త జో సిన్హా అభిప్రాయపడ్డారు. మూల కారణాన్ని పరిష్కరించడంలో, శాశ్వత మార్పును తీసుకురావడంలో మనం జీవిస్తున్న పితృస్వామిక వ్యవస్థ కీలకమని ఆయన అన్నారు. శతాబ్దాలుగా మహిళలు పురాణాల  ఆధారంగానే నడిపిస్తున్నారని, క్రమక్రమంగా ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాలని చెప్పారు. 'అనేక పరిష్కారాలు ప్రతిపాదించినా ఏవీ మహిళలపై హింసను తగ్గించలేక పోతున్నాయి. విత్తు కొట్టడాన్ని కొందరు అసలైన పరిష్కారం అని భావించవచ్చు. కొందరు దీనిని అనైతికం అంటారు. ఆచరణలో సాధ్యం కానిదని వాదిస్తారు. అంతిమంగా సమస్య మూలం మనలో పాతుకుపోయిన పితృస్వామిక వ్యవస్థలో ఉన్నది. ఇది మారినప్పుడే మన మహిళలను మనం రక్షించుకోగలం. సురక్షిత సమాజాన్ని  స్థాపించుకోగలం' అని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో అసమానతలు పురుషాధిపత్యంపై నమ్మకాల వల్లే ఇటువంటి నేరాలు జరుగుతున్నాయని కంటెంట్ ఎనలిస్ట్ దివ్వారాయ్ అన్నారు. పురుషుల్లానే మహిళలు కూడా సమానమేనని , వాళ్లను మనం నియంత్రించజాలమని వాళ్లు ఆలోచించిన రోజు ఇటువంటి నేరాలు తగ్గుముఖం పడతాయి' అని ఆమె చెప్పారు. మొత్తంగా రెండు కోణాల్లో ఈ చర్చలు నడుస్తున్నాయి. ఒకటి.. భవిష్యత్తులో నేరాలు తగ్గించడానికి కఠిన శిక్షలు అమలు చేయడమా? లేక దీర్ఘకాలంలో సమాజంలో రావాల్సిన మార్పులకోసం ప్రయత్నించడమా? రెండు వాదనలూ నిజమేనని విశ్లేషకులు అంటున్నారు. అన్యాయాలు జరిగినప్పుడు వాటికి పాల్పడినవారికి కఠిన శిక్షలు పడేలా చూస్తూనే.. మహిళలు స్వేచ్ఛగా, నిర్భయంగా సంచరించే సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం కృషి సమాంతరంగా సాగుతూనే ఉండాలని సూచిస్తున్నారు.

# కోటగల్లి ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో ఏసీబీ సోదాలు.. కారణమిదే!

కాగా.. ఇటీవలే మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి తిమింగాలన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న సమాచారంతో నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ దాసరి నరేందర్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. దాసరి నరేందర్ ఇంటితో పాటు ఆయన కార్యాలయం, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. ఉదయం 5 గంటలకు మొదలైన సోదాలు అర్ధరాత్రి దాటినా కొనసాగాయి. హైదరాబాద్ నుంచి వచ్చిన 25 మంది ఏసీబీ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు తనిఖీల్లో భాగంగా దాదాపు రూ. 3కోట్ల నగదు(2,93,81,000)ను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఆయన బ్యాంకు ఖాతాలో రూ. 1.10కోట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు నరేందర్ ఇంట్లో ఉన్న 51తులాల బంగారం, 17 స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను సీజ్ చేశారు. నరేందర్ ఆఫీసులో రూ. 90వేలు దొరికాయి. అధికారులు సీజ్ చేసిన నగదు, బంగారం, ఆస్తి పత్రాల విలువరూ. 6,07,81,000. ఒక సూపరింటెండెంట్ ఇంట్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడంతో అధికారులు ఆశ్చర్యపోయారు. నోట్లను లెక్క పెట్టడానికి రెండు కౌంటింగ్ మిషన్లను ఉపయోగించారు. నిజామాబాద్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో ఇంత భారీ స్థాయిలో నగదు పట్టుబడటం ఇదే మొదటిసారని అధికారులు తెలిపారు. అవినీతికి పాల్పడిన నరేందర్‌ను అరెస్టు చేశారు.

# అన్న క్యాంటీన్లకు భారీ విరాళం

ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. నిరుపేదల ఆకలి తీర్చే ఈ పథకాన్ని తమ వంతు సాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఇక విరాళాలు అందించే వారి కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా కూడా తెరిచిన సంగతి తెలిసిందే. అలాగే వెబ్‌సైట్ ద్వారా కూడా విరాళాలు అందించే అవకాశం కల్పించింది. ఈ క్రమంలోనే పలు సంస్థలు, ప్రముఖులు అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరాళాలు అందిస్తున్నారు. తాజాగా అన్నక్యాంటీన్ నిర్వహణకు సెల్‌కాన్ సంస్థ విరాళం అందించింది. సెల్‌కాన్ సీఎండీ వై. గురుస్వామి నాయుడు అన్న క్యాంటీన్ల కోసం రూ. 26.25 లక్షల విరాళం ఇచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్లలో ఒక్క రోజు భోజనం పంపిణీకి అయ్యే ఖర్చు రూ. 26.25 లక్షలను విరాళంగా అందించారు. ఈ మేరకు సెల్‌కాన్ సీఎండీ గురుస్వామి నాయుడు సీఎం చంద్రబాబుకు కలిసి విరాళం తాలూకు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆయనను అభినందించారు. పేదల ఆకలి తీర్చే కార్యక్రమంలో భాగస్వామ్యులు అయినందుకు అభినందనలు తెలియజేశారు. మరోవైపు ఇప్పటికే అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం మాజీ ఎంపీ, లైలా గ్రూప్ ఛైర్మన్ డా. గోకరాజు గంగరాజు కోటి రూపాయలు విరాళం అందించారు. అలాగే విజయవాడకు చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు సైతం కోటి రూపాయలను అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరాళంగా అందించారు. ఎన్టీఆర్ ట్రస్టు తరుపున సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి.. కోటి రూపాయలు విరాళం అందించారు. ఇవే కాకుండా పలువురు ప్రముఖులు, సాధారణ వ్యక్తులు అన్న క్యాంటీన్లకు విరాళాలు అందిస్తున్నారు. మరోవైపు ఏపీలో ప్రస్తుతం వంద అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి. ఈ క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నారు. ఉదయం ఏడు నుంచి రాత్రి 9 గంటల వరకూ మూడు పూటల ఈ అన్న క్యాంటీన్లు పలువురి ఆకలి తీరుస్తున్నాయి. ముఖ్యంగా కార్మికులు, రోజువారీ కూలీల కడుపు నిండుతోంది. దీంతో మరిన్ని అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 13న మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తారు. ఆదివారం మినహా మిగతా ఐదు రోజులు అన్న క్యాంటీన్లు నడుస్తుండగా.. రూ. 15 లకే మూడు పూటల భోజనం లభిస్తోంది. ఇక అన్న క్యాంటీన్ల నిర్వహణలో ప్రజలను సైతం భాగస్వామ్యం చేసేందుకు ప్రభుత్వం విరాళాలు సేకరిస్తోంది.